# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

ఆదివారం
హైదరాబాద్
30.03.2025

సంపుటి : 15 సంచిక: 201
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## పోరాడుతున్న సూర్య.. 14 ఓవర్లకు స్కోర్..?

భారీ ఛేదనలో ముంబై ఇండియన్స్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్(46) పోరాడుతున్నాడు. గుజరాట్ టైటన్స్ బౌలర్ల ధాటికి సహచరులంతా పెవిలియన్‌కు క్యూ కడుతున్నా.. బౌండరీలతో లక్ష్యాన్ని కరిగిస్తున్నాడు. భారీ ఛేదనలో ముంబై ఇండియన్స్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్(46) పోరాడుతున్నాడు. గుజరాట్ టైటన్స్ (Gujarat Titans) బౌలర్ల ధాటికి సహచరులంతా పెవిలియన్‌కు క్యూ కడుతున్నా.. బౌండరీలతో లక్ష్యాన్ని కరిగిస్తున్నాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ బౌలింగ్‌లో తిలక్ వర్మ(39), ఇంప్యాక్ట్ ప్లేయర్ రాబిన్ మిన్జ్(0)లు పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా(3) తో కలిసి జట్టును గెలిపించే ప్రయత్నం చేస్తున్నాడు.

# బీజేపీలో అలా కుదరదు

- తదుపరి అధ్యక్షుడెవరో దేవుడు కూడా చెప్పలేడు
- కుటుంబ పార్టీలు రాజకీయాలను డబ్బు తెచ్చే కంపెనీగా చూస్తాయి
- కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలకు కేంద్రం నిధులు ఎందుకిస్తది..?
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం జరగదు
- ఎన్నికల కోసమే స్టాలిన్ హిందీ పేరుతో పొలిటికల్ స్టంట్
- త్రిభాషా సూత్రాన్ని రూపొందించిందే కాంగ్రెస్
- ఓ టీవీ ఛానెల్ కాంక్లేవ్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**చట్టం , హైదరాబాద్ :** ఇతర పార్టీల్లో తదుపరి అధ్యక్షుడు ఎవరో చెప్పొచ్చు కానీ బీజేపీలో అలా కుదరదని కేంద్ర మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. జేపీ నడ్డా తర్వాత అధ్యక్షుడు ఎవరో దేవుడు కూడా చెప్పలేడన్నారు. కాంగ్రెస్‌లో అయితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ ఆ తర్వాత ఆమె పిల్లలు ఉంటారని ఆరోపించారు. కాంగ్రెస్, డీఎంకే ఇతర కుటుంబ పార్టీలు రాజకీయాలను డబ్బు సంపాదించడానికి ఒక ప్రైవేటు కంపెనీలాగా చూస్తాయని ధ్వజమెత్తారు. రాష్ట్రాల్లోని బీజేపీయేతర ప్రభుత్వాలు ప్రజలకు గ్యారంటీలు ఇచ్చి వాటికి నిధులను కేంద్రం ఇవ్వాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. శనివారం ఓ టీవీ ఛానెల్ నిర్వహించిన కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రం దక్షిణ భారతాన్ని నిర్లక్ష్యం చేయడం లేదన్నారు. డీలిమిటేషన్ విషయంలో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని ఈ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. "బీజేపీ కూడా ఒక రాజకీయ పార్టీ. దక్షిణాదిలో మా పార్టీని బలోపేతం చేసుకునే దిశగా కృషి చేస్తున్నాం. మాకు ఇప్పటికే రెండు దక్షిణాది రాష్ట్రాలైన పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రధాని మోడీ నాయకత్వంలో దక్షిణాది ప్రజల హృదయాలను గెలుచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

**ఎవరినీ బలవంతం చేయం**

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ ప్రయోజనాల కోసమే యాంటీ హిందీ పేరుతో పొలిటికల్ స్టంట్ వేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. త్రిభాషా సూత్రం కాంగ్రెస్ హయాంలో రూపొందించారని.. తాము వచ్చాక 2022లో కొత్త విద్యావిధానం తీసుకువచ్చారని చెప్పారు. తమిళనాడుకు చెందిన కస్తూరి రంగరాజన్ నేతృత్వంలో కొత్త విద్యావిధానం తీసుకొస్తే ఇన్నేళ్ల తర్వాత స్టాలిన్ కు కొత్త విద్యావిధానం గుర్తుకు వచ్చిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణ భారత్‌పై హిందీని బలవంతంగా రుద్దుతున్నారనే వాదనను ఆయన ఖండించారు. "బీజేపీ ఏ భాషను నిర్లక్ష్యం చేయదు. మేము అన్ని మాతృభాషలను గౌరవిస్తాం. ప్రధాని మోడీ ఏ రాష్ట్రాన్ని సందర్శించినా స్థానిక భాషలోనే ప్రజలను పలకరిస్తారు. ఇది ప్రతి ప్రాంతీయ భాషకు ఆయన ఇచ్చే గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. మోడీ నాయకత్వంలో గత 10ఏళ్లలో తమిళనాడు, కర్ణాటక, కేరళలోని ఏ వ్యక్తిని హిందీ నేర్చుకోమని బలవంతం చేయలేదు "అని కిషన్ రెడ్డి చెప్పారు.



# డబ్బు ఎక్కువైనా వెనకాడొద్దు

- ప్రజల ప్రయాణ ఇబ్బందులు తొలగిపోవాలి
- అనుసంధాన రోడ్ల నిర్మాణంపై సీఎం సమీక్ష
- ఉగాది జరుపుకునేందుకు కొడంగల్ వెళ్లిన సీఎం
- కొడంగల్ ప్రజలు రాష్ట్రాన్ని పాలించే శక్తినిచ్చారన్న సీఎం
- తాను ఏం చేస్తానో తన నియోజకవర్గ ప్రజలకు మాత్రమే తెలుసని వ్యాఖ్య



**చట్టం , హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై సీఎం రేవంత్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూ సేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

**కొడంగల్‌లో రేవంత్**


కొడంగల్ ప్రజలు తనకు రాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారని సీఎం రేవంత్ అన్నారు. ఉగాదిని పురస్కరించుకుని సీఎం రేవంత్ కొడంగల్ వెళ్లారు. తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఏం చేస్తానో.. ఏం చేయనో కొడంగల్ ప్రజల కంటే ఎక్కువగా ఎవరికీ తెలియదన్నారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చని.. వాళ్లను పట్టించుకోవద్దని చెప్పారు. వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది తానేనని అన్నారు. ఆనాటి నుంచి ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని చెప్పారు. కొడంగల్ లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం మంజూరు చేశామని సీఎం తెలిపారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు కావాల్సినవి అన్నీ వస్తాయని.. నియోజకవర్గ ప్రజలు వెళ్లి ఎవరినో అడగాల్సిన పనిలేదని చెప్పుకొచ్చారు.

**ఉగాది శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని సీఎం ఆకాంక్షించారు.

# భార్యను చంపి భర్త ఆత్మహత్య

- జగిత్యా జిల్లా మల్యాలో దారుణం



**చట్టం , జగిత్యాల:** భార్యపై అనుమానం పెంచుకుని రోకలి బండతో ఆమె తలపై కొట్టడంతో అపస్మారక స్థితికి చేరడంతో ఆమె చనిపోతుందన్న భయంతో భర్త ఉరివేసుకున్నాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా మల్యాలలో జరిగింది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల మండలం లంబాడిపల్లె గ్రామానికి చెందిన సాదుల దుర్గయ్య భిక్షాటన కోసం పలు రాష్ట్రాల్లో పర్యటించి రెండు, మూడు నెలలకోసారి ఇంటికి వస్తుంటాడు. ఆ సమయంలో భార్యపై అనుమానంతో తరచూ వేధించేవాడు. ఈ విషయమై గతంలో పలుమార్లు పంచాయతీ పెద్దలు ఇరువురిని పిలిపించి సక్రమంగా జీవించాలని చెప్పినప్పటికీ దుర్గయ్య (55)లో మార్పురాలేదు. శుక్రవారం తన భార్య రాజవ్వ(50)ను చంపాలని నిర్ణయించుకున్న దుర్గయ్య రోకలిబండతో తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అపస్మారకస్థితిలోకి చేరడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్లోని ఆసుపత్రిలో చేర్పించారు. తాను కొట్టడంవల్ల తన భార్య రాజవ్వ చనిపోతుందన్న భయంతో దుర్గయ్య శుక్రవారం రాత్రి గ్రామంలోని ఓ గుడి సమీపంలోని చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాజవ్వ శనివారం ఉదయం మరణించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. చనిపోయిన దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# రాత్రి 11.45 గంటలకు చివరి మెట్రో

- ప్రయాణ వేళల్లో మార్పులు
- ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తాం: ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



**చట్టం , హైదరాబాద్:** మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్లు హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం రాత్రి 11 గంటల వరకే నడుస్తున్న మెట్రోరైళ్లు.. ఏప్రిల్ 1 నుంచి రాత్రి 11:45 గంటల వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అంటే టెర్మినల్ స్టేషన్ నుంచి చివరి రైలు ఇకపై రాత్రి 11.45 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే ఈ మారిన వేళలు అమల్లో ఉంటాయని చెప్పారు. టెర్మినల్ స్టేషన్ల నుంచి ఆదివారం మొదటి రైలు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

**ఎస్ఎస్ వో ఆఫర్ పొడిగింపు**

ఏప్రిల్ 2024లో ప్రారంభమైన సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ (ఎస్ఎస్ వో) ఆఫ్- పీక్ వేళల్లో స్మార్ట్ కార్డులపై ఇచ్చే తగ్గింపు మార్చి 31తో ముగియనుంది. ఈ ఆఫర్‌తో 20 ట్రిప్పులకు డబ్బులు చెల్లించి 30 ట్రిప్పులు ప్రయాణించేలా అవకాశం కల్పించారు. తాజాగా ఈ ఆఫర్‌ను మరో ఏడాది పొడిగిస్తూ హైదరాబాద్ మెట్రో నిర్ణయం తీసుకుంది. 2026 మార్చి 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని సంస్థ పేర్కొంది.

# కాంగ్రెస్, బీజేపీ లీడర్లను గ్రామాల్లో తిరగనివ్వం

- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేయాల్సిందే
- ఢిల్లీకి వెళ్లి పోరాడుతాం..కాంగ్రెస్ తప్పించుకోవద్దు
- రిజర్వేషన్లపై సీఎంకు మోడీ అపాయింట్‌మెంట్ దొరుకుతలేదా..?
- కామారెడ్డి బీసీ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో ఎమ్మెల్సీ కవిత

**చట్టం , కామారెడ్డి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అవసరమైతే తాము కూడా ఢిల్లీకి వచ్చి, బీజేపీపై పోరాటం చేస్తాం కానీ, కాంగ్రెస్ మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు. కామారెడ్డిలో శనివారం నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్ చేసిన నిజామాబాద్ జిల్లాలోనే ఒక్క బీసీ బిడ్డకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వంచించిందని విమర్శించారు. అలవిగాని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. చరిత్రలో నిలిచిపోయే పనులు చేయాలి కానీ చరిత్ర హీనులుగా మిగలవద్దని హితవు పలికారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీ చరిత్రహీనులుగా మిగిలిపోతుందన్నారు.

**తమిళనాడు తరహాలోనే**

బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత చోటే భాయ్ ఆ పనిని బడే భాయ్‌కి అప్పగించారని కవిత ఎద్దేవా చేశారు. కోర్టులకు వెళ్తారా లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కాళ్ల మీద పడతారా అనేది తమకు సంబంధం లేదని.. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు.. కానీ ఇప్పటివరకు ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో కంటే ఎక్కువగా ఢిల్లీలోనే ఉండే సీఎం రేవంత్ రెడ్డికి మోడీ అపాయింట్‌మెంట్ ఎందుకు దొరకడం లేదని ప్రశ్నించారు. బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్‌మెంట్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని కోరారు.



# 31న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సెలవు లేదు

- ఉత్తర్వులు జారీ చేసిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ
- ఎల్ఆర్ ఎస్ కు తుది గడువు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**చట్టం , హైదరాబాద్:** తెలంగాణలో మార్చి 31న సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. పైగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది. కాగా, 30, 31 సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

# వక్ఫ్ బిల్లుకు ఆమోదం తథ్యం



- ఒవైసీ లాంటోళ్లు 100 మంది వచ్చినా బిల్లు ఆగదు
- ముస్లిం సమాజం, మేధావులు బిల్లుకు మద్దతిస్తున్నారు
- ఈ బిల్లును మతం కోణంలో చూడొద్దు
- మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు మోడీ వెనకాడడు
- లాయర్ల సన్మాన కార్యక్రమంలో బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

**చట్టం , కరీంనగర్ :** ఒవైసీ వంటి వారు వంద మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆపలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశంలోని ముస్లిం సమాజం, మేధావులు వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ఒక్క ఒవైసీ వస్తే బిల్లు ఆగుతుందా అని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తామని చెప్పినప్పుడు తనకు కరీంనగర్‌లోని పేదవాడు గుర్తుకు వచ్చాడని తెలిపారు. కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్సులోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం కేంద్ర సహాయ మంత్రి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడిన ఆయన రాజ్యాంగానికి ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.

**మజ్లిస్ దేశద్రోహి**

మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని బండి సంజయ్ ఆరోపించారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యమన్నారు. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదని.. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉందన్నారు. వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసన్నారు. ఈ కరీంనగర్‌లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుంచి వచ్చిన ఇంట్లోనే ఉంటున్నారని.. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పెట్టారని చెప్పుకొచ్చారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయని, అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించినట్లు వెల్లడించారు. ఒవైసీ సహా కుహనా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు.. దేశ శ్రేయస్సు కోసం మోడీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ బిల్డింగ్ పనుల పరిశీలన



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి 9వ వార్డులో నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘం హెల్త్ గ్రాంట్స్ నుండి 1.43 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందించాల్సిందిగా కాంట్రాక్టర్ ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, వర్క్ ఇన్స్పెక్టర్లు రాహుల్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోచమ్మ జాతరకు భారీ బందోబస్తు



**చట్టం న్యూస్ లింగంపేట్:** లింగంపేట మండల సమీపంలోని పెద్ద వాగు వద్దగల మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం లింగంపేట గ్రామ సమీపంలోని మత్తడి పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన తదిత అంశాలను ఆలయ కమిటీ చైర్మన్ కార్యవర్గ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవంలో భాగంగా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆల అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభలు పోలీసులకు సహకరించాలన్నారు. ఘర్షణలు గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళలో సైతం బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈయన వెంట ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దురిశెట్టి అశోక్, ఆర్ ఐ కిరణ్, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మారుతి, బొల్లారం క్రాంతి కుమార్, కిరణ్, నగేష్, తదితరులు ఉన్నారు.

## రంజాన్ కొరకు ఈద్గాల ముస్తాబు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని గ్రామ శివారు నిజామాబాద్ రోడ్ లో గల ఈద్గా, పెర్కిట్ లో గల ఈద్గా లలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు. ఆయన మాట్లాడుతూ రేపు సాయంత్రానికల్లా ఏర్పాట్లు పూర్తి చేసి అందించాల్సిందిగా కాంట్రాక్టర్ ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఎల్ఎండి నుండి ఏప్రిల్ మొత్తం సారు నీరు

- అందించాలని తాసిల్దార్ బత్తుల భాస్కర్ కు
- వినతి పత్రం అందజేసిన రైతులు



**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండల మెట్ పల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశం రైతులు మా పంట పొలాలకు ఏప్రిల్ మాసం మొత్తం నీటి సరఫరా చేయాలని గ్రామ రైతులు లేవనెత్తారు. ఈ సందర్భంగా శనివారం అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ బత్తుల భాస్కర్ క రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ, ఎల్ ఎం డి, డ్యామ్ నుండి వరంగల్ వెళ్లే కాలువ ద్వారా మా పొలాలకు వారాబంది రూపంలో నీటి సరఫరా జరుగుతోందని మా పంటలు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నందున పంటలకు నీరు చాలా అవసరం. ఏప్రిల్ మాసం చివరి వరకు నీటిని సరఫరా చేస్తేనే పంటలు పండుతాయని లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని తాసిల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. కావున, మాకు ఏప్రిల్ మాసం చివరి వరకు నీటిని విడుదల చేపించి మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మందిరాల వద్ద పారిశుధ్యం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ లో గల వెంకటేశ్వర స్వామి మందిరం, మామిడిపల్లిలో గల హనుమాన్ మందిరంలలో తెలుగు సంవత్సరాది ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రాజు, ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ పాల్గొన్నారు.

## అంతర్గం మండలంలో జరిగిన నూకాంబిక అమావాస్య

- జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వారి సతీమణి మనాలి



**చట్టం రామగుండం :** రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి మనాలి ఠాకూర్, రామగుండం నియోజకవర్గంలోని అంతర్గం మండలంలో జరిగిన న్యూకాంబిక అమావాస్య జాతరలో పాల్గొన్నారు. ఈ జాతర స్థానికంగా ప్రసిద్ధి గాంచిన పండుగ, ప్రతి సంవత్సరం అమావాస్య రోజున నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే దంపతులు భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, వారు తమ నియోజకవర్గ ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించారు మరియు స్థానిక సంస్కృతిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


## దావత్ ఏ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జీఎస్సార్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం/మొగుళ్లపల్లి, మండలం పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ అన్నారు. రంజాన్ మాసం ఈరోజు శనివారం రోజున చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల మజీద్ లలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన దావత్ ఏ ,ఇఫ్తార్ విందులో జిల్లా అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు పాల్గొని అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, చిట్యాల తాసిల్దార్, మొగుళ్ళపల్లి తాసిల్దార్ సునీత చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మండల అభివృద్ధి అధికారి ఎండి హుస్సేన్ చిట్యాల మార్కెట్ చైర్మన్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి రఫీ, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వర్ డౌన్ తో నిలిచిపోయిన 4800 దరఖాస్తులు

- తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు




**చట్టం రామగుండం:** సర్వర్ డౌన్తో ఏం చేయాలో తోచక అవస్థలు పడుతున్న ఆపరేటర్లు రామగుండం తాసిల్దార్ కార్యాలయంలో ఈనెల 18 నుంచి ఈరోజు 29 తారీకు వరకు సర్వర్ సమస్యలు ఏర్పడడంతో దరఖాస్తుల వెలువలు కుప్పలు కుప్పలుగా నిలిచిపోయాయి 18 నుండి నేటి వరకు 9000రకాల రకాల దరఖాస్తులు చేసుకున్నారు. సంబంధిత ప్రజలు దరఖాస్తులు చేసుకోగా వాటిని సత్వరమే తాసిల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డు బై పేర్కొన్న విధంగా పూర్తి చేయాల్సినటువంటి బాధ్యత కలిగిన సంబంధిత ఆపరేటర్లు ఈ సర్వర్ సమస్యలతో పూర్తి చేయలేకపోతున్నామంటూ ఆ ఒక్కె పోతున్నారు 18 నుండి 29 వరకు వచ్చిన తొమ్మిది వేల దరఖాస్తుల్లో ఈరోజు వరకు ఇంకా 4800 దరఖాస్తులు అలాగే మిగిలిపోవడంతో తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఆపరేటర్లు తలలు పట్టుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు కార్యాలయం చుట్టూ తిరుగుతూ నాన్న రకాల గొడవలు చేస్తూ అల్లర్లు చేస్తూ అరుస్తూ మాకు అత్యవసరం ఉన్నాయి మీరు నిర్ణయించిన తేదీల ప్రకారంగానే దరఖాస్తు చేసుకున్నాము ఆ తేదీలు దాటిపోయి సర్టిఫికెట్ రాలేదు మాకు దరఖాస్తు చేసుకోవాల్సిన తేదీలు కూడా మించిపోయాయి మమ్మల్ని ఏం చేయమంటారు అంటూ అల్లరి చేస్తున్న తీరు రామగుండం తాసిల్దార్ కార్యాలయం వద్ద కనిపిస్తుంది ఈ విషయంలో సంబంధిత ఆపరేటర్ను ప్రశ్నించగా సర్వర్ సమస్య తెల్ల ఏర్పడుతుంది ఎందుకు ఏర్పడుతుంది పై అధికారుల దృష్టికి మీరు తీసుకురాలేదా అని ప్రశ్నిస్తే వారు ఏం చేయలేకపోతున్నారు. చెప్పలేకపోతున్నారు ఈ సమస్యల పట్ల తాసిల్దారును ప్రశ్నించినా కూడా సర్వర్ సమస్యలున్నప్పుడు మేము ఏం చేయలేం అంటూ దాటవేస్తున్నారు మరి దరఖాస్తుదారులు పట్టించుకోని సర్వర్ సమస్య పైన ఉన్నతాధికారులు ఇలా కొనసాగించుకుంటూ వెళ్తే మా పరిస్థితులు ఎటు పోవాలి మేము ఎలా పోవాలి మా దరఖాస్తులకు చివరి డేట్ లో అయిపోతే ఎటు పోవాలి మేమంటూ ప్రశ్నిస్తున్నారు వీరి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వమా అధికారుల సర్వర్ను కొనసాగిస్తున్న సిబ్బంది అనేది మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇది రామగుండం తాసిల్దార్ కార్యాలయంలో సర్వర్ సమస్యలతో దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు




**చట్టం, భద్రాచలం కొత్తగూడెం ప్రతినిధి :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవం రావాలని, దేవస్థానం అభివృద్ధి చేయడానికి కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేశారని అందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు. శనివారం నాడు ఆర్డీవో కార్యాలయంలోని ఆర్డిఓ చాంబర్లో దేవస్థానం మాడవీధుల విస్తరణ కింద భూములు పోయిన కుటుంబాలకు ఏడుగురికి 02 కోట్ల 71 లక్షల 20 వేల 834 రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు సమక్షంలో ఆ కుటుంబాల వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 34 కోట్ల రూపాయలు విడుదల చేశారని, కానీ దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, వారి జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ కొరకు కల్పించాలని కోరగా, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరపున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సమస్య ఉండడం వలన చుట్టుపక్కల ఉన్న మాడవీధుల విస్తరణ కోసం భూ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రివర్యులు వెంటనే స్పందించి నిధులు విడుదల చేశారని, దేవస్థానం అభివృద్ధి కొరకు మాడవీధులలో నివాసం ఉంటున్న కుటుంబాలు కూడా స్పందించి వెంటనే భూమి ఇవ్వడానికి ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారమై దేవస్థానం అభివృద్ధికి దోహదపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఏవో గన్య, ఆర్ఐ నరసింహారావు, మాడవీధుల కుటుంబ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలకు సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్‌ను కోరిన పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్

**చట్టం రామగుండం :** రామగుండం గురుకుల కళాశాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్స్ కొంకటి లక్ష్మినారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, రామగుండం తహశీల్దార్ కుమారస్వామిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ కోరారు.



రామగుండం గురుకుల కళాశాలకు మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్ కనెక్షన్ సాంక్షన్ అయి పనులు ప్రారంభమైనప్పటికీ రామగుండం కబరస్తాన్ స్థలం నుంచి సుమారు 30 మీటర్ల అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ వెళ్తుందని నిలిపివేయడం సరైంది కాదని, ఒక వేళ ఆ మార్గం గుండా కాకుండా వేరే మార్గంలో వేస్తే 400 నుంచి 500 మీటర్ల వరకు దూరం పెరుగుతుందని, అంత దూరం నుంచి వేస్తే ఆ ప్రాంతం అంతా ఎత్తుగా ఉండటం నీరు పూర్తి స్థాయిలో రాదని, వాటర్ ఇంజనీర్ తెలిపారని, ఆ స్థలం ఎవరిదనేది పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేసి చిన్నారులకు, ఉపాధ్యాయులకు వాటర్ వచ్చేలా చూడాలని కోరారు. అలాగే రామగుండం గురుకుల కళాశాలలో బోర్, ఆర్ఓ ప్లాంట్ సాంక్షన్ అయినప్పటికీ ఇంత వరకు ఏర్పాటు చేయలేదని తెలిపారు. రామగుండం గురుకుల కళాశాలలో పేరెంట్స్ వచ్చినప్పుడు పిల్లలు కోసం వేచి చూసే సమయంలో పేరెంట్స్ వేయిటింగ్ హాల్‌లేదని, అలాగే పేరంట్‌స్‌కు టాయిలెట్స్ కూడా లేవని తెలిపారు. కలెక్టర్ రామగుండం గురుకుల కళాశాల విజిటింగ్‌కు వచ్చి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ అడిషనల్ కలెక్టర్, తహశీల్దార్ వాటర్ పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, ఎస్సీ కమిషన్ మెంబర్లు తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్‌తోపాటు పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిషన్ మానిటరింగ్ సభ్యులు బొంకూరి మధు మాట్లాడుతూ మాట్లాడుతూ గురుకులాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటర్ పైప్‌లైన్‌పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కమిటీ నాయకులు మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర, జిల్లా నాయకులు మైస రాజేష్, మంథని లింగయ్య, ఇరుగారల్ల కిష్టయ్య, గద్దల శశిభూషణ్, పవన్, సురేష్, బాలంకూస్ తదితరులున్నారు.



















చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
30.03.2025


# విశ్వావసు నామ ఉగాదికి స్వాగతం పలుకుదాం

ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం జన్మ ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొక విధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృ స్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. సంస్థాగత స్థాయిలో అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు హిందూ సామ్రాజ్య దినోత్సవం, మకర సంక్రాంతి, విజయదశమి, గురుపూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవ్ గా ఉన్నాయి.ఉగాది పుట్టుపూర్వోత్తరాలు ఉగాది పచ్చడి వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారిదారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. చైత్రశుక్లపాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్పబడుతుంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. ఏది ఏమైనా




జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది' శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు.తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు."ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం),



కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. ఈ పచ్చడి కొరకు చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం మొదలగునవి వాడుతుంటారు. ఈ పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు "పుత్తాండు" అనే పేరుతో, మలయాళీలు "విషు" అనే పేరుతోను, సిక్కులు "వైశాఖీ" గానూ, బెంగాలీలు "పొయ్‌లా బైశాఖ్" గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును. ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది.రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాదిపర్వదినం.ఈ సారి ఉగాది విశ్వావసు నామ ఉగాది అందరికీ ఈ ఉగాది సందర్భంగా మంచి కలగాలని ఉభయ తెలుగు రాష్ట్రాలు మరింతగా అభివృద్ధి పథం లోకి వెళ్ళాలని కోరుకుందాం.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్**
**భూపాల్ పల్లి జిల్లా 9848445134**

## వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మొగుళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఏ ఎన్ ఎమ్స్ ఆశ కార్యకర్తలకి అన్ని రకాల వైద్య సేవలపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగ, మండల తహసిల్దార్ సునీత మండల అభివృద్ధి అధికారి హుస్సేన్ నాగరాణి మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో మండల ప్రజలకి వడదెబ్బ వచ్చే అవకాశ ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు తెలియజేసినారు. లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత ,వేడి గాలులు కారణంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్) డీహైడ్రేషన్ సాధారణంగా వచ్చే వ్యాధులు, కావున సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకం .కావున ప్రజలు చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, పాక్షికంగా అపస్మారక స్థితి లక్షణాలు ఉంటే వడదెబ్బ గా భావించి మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని తెలియజేస్తున్నారు. ఎక్కువ ద్రవ పదార్థాలు తీసుకోవాలని, కాటన్ దుస్తులు ధరించాలని, ఎండలో ఎక్కువగా తిరగకుండా ఇంటి వద్ద ఉండాలని, వడదెబ్బ వచ్చినట్లయితే ప్రథమ చికిత్స తడి గుడ్డతో శరీరాన్ని తృవాలి ,చల్లని గాలి తగిలే ప్రాంతంలో ఉంచాలి . ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలి. వీలైనంత తొందరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని అన్నారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మా వైద్య సిబ్బందికి సహకరించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, వైద్య సిబ్బంది ఏ ఎన్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవించని వారికి దేశాన్ని పాలించే అర్హత లేదు ఎమ్మెల్యే



**చట్టం: శంకరపట్నం :** మహనీయులను, రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు దేశాన్ని పాలించే అర్హత లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా శనివారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన నియోజవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలు క్షమించరన్నారు. మహనీయుల చరిత్రను మరుగునపర్చాలనే కుట్రలో భాగంగానే వారిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పార్లమెంట్ వేదికగా అమిత్ షా మహాత్మాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేనికి సూచిక అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టకుండా ప్రధాని నరేంద్ర మోదీ సహా ఆ పార్టీ ఎంపీలంతా మౌనం దాల్చడంతో షా వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ సమర్థించినట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు. మహనీయులను అవమానించే వారికి, రాజ్యాంగాన్ని కించపర్చే వారికి దేశాన్ని పాల్పించే అర్హత లేదన్నారు. మహనీయులపై సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, పార్టీశ్రేణులంతా భాగస్వాములైన బీజేపీ తీరును గండగడుతూ ప్రజలను జాగృతపర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పథకాల అమలు విషయంలో ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటు వారి సమస్య పరిష్కారానికి పాటుపడినప్పుడు వారి మన్ననలు పొందగలుగుతామని, మనం అందుబాటు లేకుంటే ప్రజలను మనల్ని మర్చిపోతారన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, జెల్ల ప్రభాకర్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, దేవేంద్ర, సత్యారెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఎం రాజేశం, తాట్ల వీరేశం, సురేందర్, పాశం రాజేందర్ రెడ్డి, హన్మంతరెడ్డి, నారాయణరెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, అంజిత్ రావు, రామిడి తిరుపతి, సందీప్ కుమార్, బండిపల్లి రాజు, శ్రీనివాస్ రెడ్డి, బండారు రమేశ్, మాచర్ల ఆంజనేయులు, పోలు రమేశ్, రాము, తమ్మనవేణి రమేశ్ కుమార్ యాదవ్,కోండ్ర సురేష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.










## ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలం మాలోత్ తండా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చిత్రపటాలకు గిరిజనులు శనివారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు ప్రకాష్ నాయక్, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా కామారెడ్డి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్ సంతు సేవాలాల్ మాల ధరించినటువంటి గిరిజనులు పాలాభిషేకం చేశారు భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు. ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం అని అన్నారు ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసించారు. రాష్ట్రంలో 40 లక్షలు ఈ దేశంలో 15 కోట్ల మంది బంజారా నాయకులు సంతోషంగా ఉన్నారు, ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ నాయక్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్, విట్టల్, దశరథ్, లాల్ సింగ్, లక్ష్మణ్, బన్సీ, పవన్, రామావత్ ప్రకాష్, రామ్ సింగ్, బాబు, హరి తదితరులు పాల్గొన్నారు..

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చట్టం ముప్కాల్ :** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. శనివారం రోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**చట్టం/ పరకాల:** పరకాల పట్టణంలో ఇటీవలే ఒంటేరు స్వరూప మృతి చెందారు. శనివారం పరకాల పట్టణ బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ మడికొండ రవళి కుటుంబాన్ని పరామర్శించారు. ఒంటేరు స్వరూప చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్ఞాపకార్థ కూడికను పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి నిర్వహిస్తాం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయం ప్రాంగణంలో ఏప్రిల్ నెలలో జరిగే హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ అన్నారు. హనుమాన్ జయంతి రోజు జరిగే వేడుకలను విజయవంతం చేయాలని భక్తులను కోరారు. ఇవాళ జంబి హనుమాన్ దేవాలయంలో పూజలు, దాతల సహకారంతో అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ ఈఓ రవీందర్ మాట్లాడుతూ, రేపు ఉగాది సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో పూజలు, సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దోండి రమణ, నూతుల నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## కామారెడ్డి తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలం నుండి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా లింగంపేట్ మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు కామారెడ్డికి తరలి వెళ్లారు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దివిటి రమేష్ మాజీ ఎంపీపీ ముదాం సాయిలు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు వెళ్లారు, రామారెడ్డి మండల కేంద్రంలోని కాలభైరవ స్వామి ఆలయానికి దర్శనం కోసం వచ్చిన ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత హాజరయ్యారని బిఆర్ఎస్ నాయకులకు తదితరులు తెలిపారు.

## రేషన్ కార్డులో సర్వే నుంచి కార్యదర్శులను మినయించాలని ఎంపీడీవోకు వినతి



**చట్టం న్యూస్ లింగంపేట్ :** గ్రామపంచాయతీ కార్యదర్శులను కార్డుల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని శనివారం ఎంపీడీవో నరేష్ కు మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు మహమ్మద్ అశ్వక్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామ పంచాయతి కార్యదర్శులకు ఇంటి పన్నుల వసూలు,ఎల్ఆర్ఎస్ వేసవికాలంలో నీటి ఎద్దడి, పారిశుధ్య పనులు, ఇందిరమ్మ ఇల్లు రెండో విడత సర్వే, 11 12 ఎల్ సమర్పించడం జరుగుతుందన్నారు.ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ,నర్సరీలు పర్యవేక్షణ,సాధారణ దృవ పత్రాలు అందజేత,తదితర పనులు ఇప్పటికే కార్యదర్శులకు తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్నాయి అన్నారు రేషన్ కార్డులో సర్వే నుంచి కార్యదర్శులకు మినాయింపు ఇవ్వాలని వాళ్లు ఎంపీడీవోకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు జిల్లా కార్యవర్గం ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తానని ఎంపీడీవో అన్నారు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు వినతి పత్రం సమర్పించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

## న్యూ కేం బ్రిడ్జి పాఠశాలలో ఉగాది వేడుకలు




**చట్టం /పరకాల :** పరకాల పట్టణంలోని న్యూ కేం బ్రిడ్జి పాఠశాలలో డైరెక్టర్ నల్ల సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని అన్నారు. ముందుగా విద్యార్థులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేలమని , కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని, కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని, జీవితమంటే తీపి చేదుల కలయిక అని, అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామానికి 48 లక్షలు నిధులు మంజూరు చేపించినందుకు గాను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న సుర్బిర్యాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమా రెడ్డి, మహేందర్, లవన్ కుమార్, రాకేష్, చరణ్, జయంతి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు.

## రెంజల్ గ్రంథాలయానికి ఉద్యోగ పోటీ పరీక్షల పుస్తకాలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలోని గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఇచ్చిన మాట మేరకు ఉద్యోగ పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయ సిబ్బందికి శనివారం అందజేశారు. 29 పోటీ పరీక్షల పుస్తకాలను ఇచ్చినట్లు గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ సమయంలో మాత్రమే పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోటి పరీక్షల పుస్తకాలను సమకూర్చిన జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మనకు రెంజల్ మండలం నిరుద్యోగుల తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రముఖులు, పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు ఎం సంపత్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది పి సాయిలు, పాఠకులు, తదితరులు ఉన్నారు

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో డ్రైనేజీ పనులను మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా శుక్రవారం పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా మాట్లాడుతూ మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో జాతీయ ఉపాధి హామీ నిధుల నుండి రెండు లక్షల రూపాయలను గ్రామ అభివృద్ధి కొరకు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేసిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డ్రైనేజీ పనులను నాణ్యతతో కూడిన పనులతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీను, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గువెంకటి, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని సాయిలు, కాంగ్రెస్ పార్టీనాయకులు అరవింద్ రెడ్డి, కొత్వాల్ శ్రీను, ఆజాం, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## Dr కేర్ హోమియోపతి ఉచిత మెడికల్ క్యాంప్..




**చట్టం హన్మకొండ :** హన్మకొండ పట్టణ కేంద్రంలోని వడ్డేపల్లి పరిధిలో గల ట్యాంక్ బాండ్ వాకర్స్ సంఘము అధ్వర్యం లో Dr కేర్ హోమియోపతి సిబ్బంది ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ సందర్భంగా హోమియోపతి వైద్యులు అక్కడికి విచ్చేసిన వారికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు అలాగే దీర్ఘకాళిక వ్యాధుల గురించి తెలియజేసి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘము సభ్యులు డా కేర్ సంస్థ యాజమాన్యం అయిన Dr A M రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘము అధ్యక్ష కార్యదర్శులు బొల్లపెల్లి రాజేశ్వర్, శ్రీనివాస్ సంజీవరెడ్డి వైద్యులు Dr నిఖిల్ తేజ, ప్రీతి, PRO శంకర్ సింగ్, పవన్, పూజ, హరిణి తదితరులు పాల్గొన్నారు.


## పాఠశాలో ఘనంగా ఉగాది రంజాన్, వేడుకలు

- అలరించిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- సర్వ మతాల సారం ఒక్కటే
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పాఠశాలలో ఘనంగా ముందస్తుగా ఉగాది రంజాన్ పర్వదిన పండుగలను పురస్కరించుకొని శనివారం నాడు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అన్నారు. ముందుగా విద్యార్థులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది, రంజా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండగలను పురస్కరించుకొని ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, తిధి వార, నక్షత్రాల, గురించి విపులంగా అవగాహన కల్పించారు. ఋతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతుందన్నారు. ఉగాది తెలుగు లోగిళ్ళలో నవ కాంతులను నింపుతుందని చెప్పారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేళనమని, కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని, కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని, జీవితమంటే తీపి చేదుల కలయిక అని, అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో ముస్లిం హిందూ పిల్లలు వారి సాంప్రదాయ దుస్తుల వేషధారణలో విద్యార్థులు మెరిసారు. విద్యార్థుల ఐక్యత భావన చూస్తే చాలా సంతోషం కలిగిస్తుందని ఆమె వివరించారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరీ సోదరీమణుల పండుగ వేడుకలు పురస్కరించుకొని పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సర్వ మతాల సారం ఒక్కటేనని ఉషారాణి అన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగపై విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటారని చెప్పారు. దైవభక్తి శాంతి,సమైక్యతకు సోదర స్నేహ భావాలు , దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ పర్వదినం అన్నారు. ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్ధనలు మనుషులలో ప్రేమ సోదర భావం మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశం అన్నారు.అనంతరం ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ టూర్ లో వ్యవసాయ మర్కెట్ కమిటి పాలక వర్గం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మర్కెట్ కమిటి పాలక వర్గ సభ్యులు, సిబ్బంది మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజు స్టడీ టూర్ భాగంలో మహారాష్ట్ర లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను సందర్శించారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం


- వారి సేవలు వెలకట్టలేనివి
- తూప్రాన్ ప్రెస్‌క్లబ్ అధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారం అందజేత..
- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి ..




**చట్టం తూప్రాన్ :** సైనికులు దేశం కోసం సేవ చేస్తే పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ లు తన చేతుల మీదుగా ఇవ్వడం గర్వించదగినదని వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేయడం తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం అని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పట్టణాల్లో, పల్లెల్లో వీధులు శుభ్రంగా ఉండడానికి కారణం కేవలం పారిశుధ్య కార్మికులు మాత్రమే అని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి స్టీల్ వాటర్ బాటిల్ ను తన వంతుగా ఉచితంగా అందిస్తానని పేర్కొంటూ అప్పటికప్పుడే ఒక మూడు నాణ్యమైన మిల్టన్ కంపెనీకి చెందిన స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. మిగతా వారికి ఇవ్వడానికి మున్సిపల్ కమిషనర్ కు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో పారిశుధ్య కార్మికులు పడుతున్న పాట్లు కృషి అభినందనీయమని ప్రతి పనికి ముందుండి సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం అని పేర్కొంటూ అలాంటి వారికి తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సన్మాన పత్రం బహుకరించడం అందరూ మరింత బాధ్యతగా వ్యవహరించి ఉత్తమ సేవలు అందిస్తారని తెలిపారు. తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు వార్తల సేకరణలో ఎంతో బిజీగా ఉన్నా ఇంత మంచి కార్యక్రమానికి ఆర్గనైజ్ చేసి పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి చిరకాలం నిలిచే సర్టిఫికెట్ అందజేయడం వారి పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మండుటెండలో సైతం నిలిచి ప్రజలకోసం అహర్నిశలు చేస్తున్న కృషి సేవా అభినందనీయమని వారి సేవలను శ్లాఘించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, భాస్కర్ గౌడ్ లు ఒకరోజు ముందు వారి ధృడ సంకల్పంతో ముందుకు వచ్చి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి జీ. భాస్కర్ గౌడ్, ముఖ్య సలహాదారు సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ లయన్ డాక్టర్ జానకిరామ్, సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.శివశంకర్ గౌడ్, పి.ఆంజనేయులు గౌడ్, పి.నగేష్ గుప్త, ఎస్. సందీప్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, సర్గల స్వామి, జయపాల్ రాథోడ్, మచ్చ యాదగిరి, బాలసాయి హరిప్రసాద్, భూషణం చారి, కోపూరు శ్రీనివాస్ గుప్త, సీనియర్ జర్నలిస్ట్ కడిమే మోజెస్ తోపాటు మున్సిపల్ మేనేజర్ ఏ.రఘువరన్, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీదవాని గుండెల్లో దిగులు దులుపే ఉగాది

- రుస్తుం, ప్రఖ్యాత చిత్రకారులు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ అస్తిత్వం: ఉగాది పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేటలో శనివారం 'ఉగాది శ్రీ విశ్వావసు నామ వసంతం' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం, ఉగాది చిత్రాలను చిత్రించి లాంఛ నంగా ఆవిష్కరించారు ముందుగా మాట్లాడుతూ అందరికి శ్రీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిజేస్తూ, పండుగలు సంస్కృతి సహజీవన శోభనుపెంచి సమాజాలను కళావంతం చేస్తాయి. ప్రకృతి పరవశించి బీదవాని గుండెల్లో దిగులు దులుపే విశ్వావసు నామ సంవత్సరం "ఉగాది" పర్వదినం' వికారాలను తరుమ షడ్రుచుల పచ్చడి, నవధాన్యాలను ప్రకృతి ద్వారా మనకు కానుకగా తెచ్చే. పంచాంగ శ్రవణంతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళి కలను సిద్ధం చేసుకొనే విదంగా జాగృత పరుస్తుంది. "ఆగ మాగమై మూగ బోకు" కోకిల గానంలా దూసుకపో" ఆశయసాధనే ఉగాది మనకు" ప్రపంచ నలువైపులా ఆరోగ్యం శాంతి భద్రతలు ఆనందాలు వెల్లివిరియాలని, కోట్ల గుండెల అమూల్య ఐకమత్య ఖజానా నాతెలంగాణ అస్తిత్వం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని మతాల ఐకమత్యం, సంస్కృతి సంప్రదాయాలను రక్షిస్తూ ప్రజా సంక్షేమ పథకాల అమలు భారతావనికి కనువిప్పు కలగాలని విశ్వావసు నామ ఉగాది అందరి జీవి తాల్లో సుఖ సంతోషాలు ఐక్యతకునాందిపలకాలని మానవతా చిత్రకారులు రుస్తుం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, ఎండి రహీం నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్ అందరికి ఉగాది శుభాకాంక్షలు.

## శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి ముస్తాబవుతున్న హనుమాన్ ఆలయం

- నాసరుపుర హనుమాన్ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత
- గుడికి విరాళానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని నాసర్ పుర లో హనుమాన్ గుడి కి విరాళంగా ముందుకొచ్చిన దాతలుగా... గత 12 సంవత్సరాలు నుంచి శ్రీరాముల కళ్యాణం ఘనంగా పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగింది. ఈసారి కూడా నాసర్ పుర వీధిలో ఉన్న కుల సంఘాలు, యూత్ సంఘాలు, అందరూ కలిసికట్టుగా హనుమాన్ గుడి అలంకరణకు, శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ గుడిలో కళ్యాణం ఘనంగా జరగడానికి, గుడి విరాళంగా సహకరించడానికి వచ్చిన పెద్దలు అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ జింగిటి కనకరాజు వారి తండ్రి కీర్తిశేషులు రామయ్య, తమ్ముడు కీర్తిశేషులు జంగిటి వెంకట్ జ్ఞాపకార్థంగా గుడిని అందంగా అలంకరించడానికి రంగులు వేయించడం జరుగుతుంది. కొంతమంది పెద్దలు అన్నదానాలు కోసం రైస్ బ్యాగులు.. మరికొంతమంది వారికి తోచినంత గుడికి విరాళం అందించడం జరుగుతుంది. ఇంకా ఎవరైనా ముందుకొచ్చి గుడికి విరాళంగా అందివ్వగలరని కోరుచున్నారు. ఈ శ్రీరాముల కళ్యాణ మహోత్సవానికి గల్లీలో ఉన్న యువకులు, ఆడపడుచులు అందరూ కలిసికట్టుగా కళ్యాణ మహోత్సవానికి అందరూ సేవకు స్వచ్ఛందంగా రావడం జరుగుతుంది. మూడు, నాలుగు వేల మందికి అన్న ప్రసాద్ పెట్టడం జరుగుతుంది. ప్రతి మంగళవారం రోజున అన్నదానం ఉంటుంది. కాబట్టి అన్నదాతలుగా ముందుకు వచ్చి సహకరించాలని దేవస్థానం పూజారి అంజన్న కోరారు.

## ఆశ ఆసుపత్రిని వైద్యశాఖ అధికారులు సీజ్ చేయాలి




- ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి

**చట్టం ఆర్మూర్:** ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉండి జర్నలిస్టు పట్ల దౌర్జన్యంగా, దుష్ప్రవర్తనగా వ్యవహరించిన ఆశ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి డిమాండ్ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో శనివారం రోజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతరులు ఆస్పత్రిలో చేరి వైద్య ఫీజు తగ్గింపు విషయం అడిగితే, గతంలో వార్త కథనాలు వ్రాసారనే నెపంతో జర్నలిస్టును దూషించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వివిధ గ్రామాల నుండి హాస్పిటల్ లో చేరిన బాధితులకు అన్యాయం చేయడం,దాడులకు పాల్పడటం ఆశా హాస్పిటల్ కు పరిపాటిగా మారిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పనిచేసే సిబ్బంది ని కేసులకు, ఫిర్యాదులకు వాడుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆశ హాస్పిటల్ ను సీజ్ చేయాలన్నారు. ఆశ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ బేషరతుగా దుర్భాషలాడిన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ తరపున హాస్పిటల్ ముందర నిరసన చేసి హాస్పిటల్ సీజ్ చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బాగాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఎండి మహబూబ్, పార్టీ మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డ్రెస్సింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

- అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఖాన్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్ ట్రైనింగ్ కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సు మూడు నెలలు అంబేద్కర్ భవన్లో నిర్వహించడం జరుగుతుంది ఇందులో 48 మహిళలు సెలక్షన్ అయ్యారు అని ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మహిళా ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకుంటే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గా కుట్టుమిషీన్ నేర్చుకొని మంచి ఆదాయం పొందగలుగుతారు. ప్రతి మహిళా నేర్చుకొని తమ యొక్క ప్రతిభను నిరూపించుకొని ఎవరిపై ఆధారపడకుండా తమ జీవితాన్ని నేరుగా కొనసాగిస్తారు. మరి ప్రభుత్వ పథకాలలో ఏమైనా స్కీమ్స్ ఉంటే వాళ్లకు ప్రభుత్వం తరపునుంచి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్ల్యూ ఆర్ మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్, ది.లాన్ ఈ గవర్నెన్స్ అండ్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ సిబ్బంది. ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు స్థాపకులు షేక్ ముజాహిద్, బాబర్, జహీర్, సొసైటీ గౌరవ అధ్యక్షులు హబీబ్ అల్ జిలాని, వసీమ్ షకీల్, నిర్మల్ పట్టణ ఎం.ఐ ఏం అధ్యక్షులు అజీం బిన్ యాహయ్య, మాజీ కౌన్సిలర్ సలీం, జఫర్, సొసైటీ ఉపాధ్యక్షులు సాజీద్, ప్రధాన కార్యదర్శి అల్మాస్, అఫ్రోజ్ పాషా ఖాన్, అజార్ తదితర సభ్యులు ఉన్నారు.

## నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చట్టం ఆర్మూర్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు దొండి రమణ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు రాజీవ్ యువ వికాసం పేరిట సరికొత్త పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. యువతను ప్రోత్సహించి వారి కాళ్లపై వారు నిలబడేందుకు అవసరమైన రుణాలను ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులైన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్బన్ ఏరియాలో వారి ఆదాయం రూ.2 లక్షలు. వ్యవసాయేతర యూనిట్లకు 2155 ఏండ్ల లోపు వారు అర్హులు. వ్యవసాయం దరఖాస్తు దారులకు 60 ఏండ్ల వారు మాత్రమే అర్హులు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దారకాస్తు చేసుకునే అవకాశం కలదు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు. చివరి తేదీ 5ఏప్రిల్ 2025. మంజూరు తేదీ 2 జూన్ 2025. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల దేనని ప్రజల మధ్యన ఉంటూ వారికి కావాల్సిన పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ఈరోజు కార్యకర్తలుగా ఉన్న వాళ్లే రేపు నాయకులూ అవుతారని ఆయన అన్నారు. అలాగే ఆర్మూర్ నియోజకవర్గంలో చురుగ్గా పాల్గొంటున్న నాయకుడు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యువత సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని వాట్సప్ గ్రూపుల్లో లేనిపోనివి వీడియోలు ఫోటోలు పెట్టి ప్రజలను మతిభ్రమింపజేస్తున్న వాటిపై తొందరగా స్పందించాలని ఇంత మంచి పథకాలు ప్రజల వరకు చేర వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## పిల్లల చేతుల మొబైల్ ఇవ్వకండి వాళ్ల చేతుల భగవద్గీత పుస్తకం ఇవ్వండి

- తాడ్కోల్ లో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్



**చట్టం బాన్సువాడ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దీక్షస్వాముల సాముహిక మహామండల పూజా, హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవ కార్యక్రమం లో సద్గురు సంత్ శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజు గ్రామం. కుప్పానగర్&చిల్లపల్లి మండలం ఝరాసంగం, జిల్లా. సంగారెడ్డి, (మల్లయ్య గిరి మరియు దెగల్ మాడి ఆశ్రమ పీఠాధిపతి) శుక్రవారం రోజున మహారాజ్ కి ఘన స్వాగతం పలికారు. మహారాజ్ తన సహస్త్రాలతో హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టారు. తదనంతరం భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేస్తూ.... భగవంతుని చింత మీరు చూస్తే భగవంతుడు మీ చింత చేస్తాడు. మీ జీవితంలో ఏదైనా పుణ్యం పని చేయండి. ఆలయాలను నిర్మించండి సాధు సత్పురుషులు చెప్పిన వాక్యాలను వినండి, తల్లిదండ్రులను గౌరవించండి. వాళ్లకు మన చేతితో అన్నం పెట్టండి. అందరు అన్నదమ్ములు వాలే ఉండాలి.చిన్నపిల్లకు మొబైల్ ఇవ్వకూడదు. ఐస్ వాటర్ తాగనివ్వరాదు దీని వాళ్ళ ఫీడ్స్ వచ్చే ఛాన్స్ ఉంది అందుకే ఐస్ సంబంధించిన ఏవి తినరాదు. తుకారం మహారాజు రాసిన అ భంగము

**సంత్ సమాగమా ఏకాది పరిరహవే త్యాజోదారే స్వాహా యాతి**

జీవితంలో మనకు శాంతి కలగాలంటే మనోహమోహరా ఆర్పనేశ్వర పునర్వి సంసార ఏనా నహి ఎప్పుడైతే ఈ తామర పూలు దేవునికి అర్పితం చేస్తాము అలాగే మన సంసారంలో కూడ దైవ నామస్మరణ చేయాలి. సాదు సత్పురుషుల సేవ చేసుకోవాలి అందరూ అన్నదమ్ముల వలే ఉండాలి గరీబోడు చనిపోతే పెద్దలు మట్టికి పోవాలి పెద్దోళ్ళు చనిపోతే గరీబోళ్ల మట్టి పోవాలి అందరు కలిసి ఉండాలి. ఒక్కసారి మానవ జీవితంలో ఎ గురు సేవైనా చేసుకోండి ఆ గురు ఈ గురు అని కాదు ఏదైనా గురు సేవ్ చేసుకోవాలి, కులం తలం అంటూ అనుకోరాదు. నాకు అందరూ సమానమే, అని అన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టూ ప్రక్కల గ్రామాలనుండి తరలివచ్చిన ఆంజనేయ స్వాములు గ్రామ భక్తులు, చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
30.03.2025


# హామీలు ఎగ్గొట్టే నైజం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ... ఇచ్చిన మాటపై నిలబడే తత్వం కాంగ్రెస్ డీఎన్ఏ(DNA)లోనే లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ చెత్తబుట్టలో వేశారని ఆరోపించారు. 'రాజీవ్ యువ వికాస్' పథకం(Rajiv Yuva Vikas scheme) పెద్ద మోసమని, గారడీ అంకెలతో మళ్లీ మోసం చేసిందన్నారు. రూ. 3లక్షల60 వేల కోట్ల బడ్జెట్లో రూ.60వేల కోట్లు కమిషన్ల రూపంలో మాయమవుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు డిక్లరేషన్లను ప్రకటిస్తూ అన్ని వర్గాల ఓట్లను దండుకొన్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ఆ డిక్లరేషన్లను చెత్తబుట్టలో పడేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ రోజు రైతులను మహిళలను విద్యార్థులను నిరుద్యోగులను యావత్ తెలంగాణ జనులను మోసం చేసింది అన్నారు. గృహజ్యోతి వెలుగులు లేవు, రైతు భరోసా పైసల్ లేవు,ఇందిరమ్మ ఇండ్లు ఐదులక్షలు రాలే ఇంటి జాగా జాడలేదు అని అన్నారు. చేయుత పింఛన్ పెరిగింది లేదు, యువ వికాసం నయా మోసం అని తెలిపారు. మహాలక్ష్మీ పథకం ప్రస్తావనే లేదు, పైసల్ ఎకౌంట్ల పడలేదు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ నిండా ..మోసాలు. గత ప్రభుత్వం గారడీ మాటలతో మోసం చేస్తే వీళ్ళు గారడీ అంకెలతో మోసం చేస్తున్నారు అని తెలిపారు. రైతులు ఎదురుచూస్తున్నారు.. 17 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని, బడ్జెట్ (Budget)లో ఇందుకు సంబంధించిన ప్రస్తావన లేదన్నారు. 10లక్షల మంది పింఛన్ల(Pensions) కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ (Education System) కుంటుపడిందని, ఆరోగ్యశాఖకు 8 శాతానికి బదులు 4 శాతం కేటాయించడంతో పేదలు వైద్యానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.

**బీసీల సంఖ్యను తగ్గించారు..**

52 శాతం ఉన్న బీసీ(BC)ల సంఖ్యను కులగనణ ద్వారా తగ్గించారని ధన్‌పాల్ విమర్శించారు. రూ. 7 లక్షల కోట్లు బీఆర్ఎస్(BRS) ప్రభుత్వం అప్పులు చేసిన విషయం స్వయానా సీఎం రేవంత్ రెడ్డి (CM Revanth Reddy) చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 నెలల కాలంలో రూ. లక్షా 60వేల కోట్లు అప్పు చేసిందని మండిపడ్డారు. మహిళా స్వశక్తికరణ మరియు మహాలక్ష్మి పథకం నిధులు ఎక్కడ? మహిళలని కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం ఏమి చేసింది? మహాలక్ష్మి పథకానికి గత బడ్జెట్లో ప్రస్తావన లేదు, తాజా బడ్జెట్లో కూడా ఈ పథకం పక్కకు పెట్టారు అని అన్నారు. అంబేద్కర్ అభయహస్త పథకం నిధులు ఎక్కడ? కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులతో పాటు గిరిజనులకు సైతం రూ.12 లక్షల ఆర్థికసాయాన్ని అందజేస్తామని ప్రకటించిందని, తాజాగా ప్రకటించిన బడ్జెట్ లో దాని ప్రస్తావనే లేదని తెలిపారు. ప్రభుత్వం పింఛన్ పెంపుకు నిధులు ఎక్కడ అని అన్నారు. చేయూత పథకం కింద కాంగ్రెస్ పార్టీ నాలుగు వేలకు పెన్షన్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పెంచే వాగ్దానాల ప్రకారం 27 వేల కోట్లు అవసరం కానీ 14,861 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు, కొత్తగా 10 లక్షల పింఛన్దారులకు పెన్షన్ ఎలా అందిస్తారో చెప్పాలని అని తెలిపారు.

**ఫీజు రీయింబర్సమెంట్ నిధులు ఎక్కడ?**

ఫీజు రీయింబర్సమెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది మేమె అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ బకాయిల తీర్చేందుకు నిధులు ఎక్కడ? కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికేట్లు, హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో ఎలా ఇబ్బందులు పెట్టాయో చూశాం అని తెలిపారు.

**విద్యాభివృద్ధికి నిధులు ఎక్కడ?**

కాంగ్రెస్ 15% బడ్జెట్ విద్యకు కేటాయిస్తామని చెప్పింది, కానీ కేవలం 6.7% మాత్రమే కేటాయించారు. ₹45,000 కోట్లు ప్రామిస్ చేసినప్పటికీ ₹6.7% అంటే ₹20,000 కోట్లు మాత్రమే కేటాయించారు. విద్యాశాఖకు 15 నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రి లేరు కాంగ్రెస్ హామీ ప్రకారం 15 శాతం నిధులు లేవుఅని అన్నారు !! ₹5 లక్షల విద్యాభరోసా కార్డు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ గురించి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాళం రాజు, మండల అధ్యక్షులు తారక్ వేణు, గడ్డం రాజు, ఆనందరావు, నాగరాజు, తాజా మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, బట్టు రాఘవేందర్, కిషోర్ ఇప్పకాయల, శ్రీధర్ పంచరెడ్డి, ఇల్లెందుల ప్రభాకర్, సాయి వర్ధన్, ముత్యాలు, బీజేపీ నాయకులు పుట్ట వీరేందర్, చిన్నకారి నరేష్, మఠం పవన్, భాస్కర్, పవన్ ముండద, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో & వీడియో గ్రఫీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చట్టం, బోథ్ :** బోథ్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ బుస లక్ష్మణ్ ను మండల ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకుపోతున్న ఫొటోగ్రఫీలో ఫొటోగ్రపర్స్ కు ఉపాధి కరువవుతున్న నేపథ్యంలో ఫొటోగ్రఫీ మిత్రులకు తనవంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటానని నూతన అధ్యక్షుడు బుస లక్ష్మణ్ అన్నారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జుకంటి సదాశివ్, ప్రధాన కార్యదర్శి ముప్కాల రాజేశ్వర్ ఉప అధ్యక్షులు దండారి రంజిత్ కోశాధికారి కడెర్గుల గణేష్ మరియు సలహాదారులు కడెర్గుల రోహిత్. జింక దేవేందర్. పిసారా నితీష్ గౌడ్, బోథ్ మరియు సోనాల మండల ఫొటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఫౌండేషన్ సేవలు అమోఘం...

- సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ
- మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు..
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి..




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** గత 20 ఏళ్లుగా సిద్దిపేట ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమోఘమని మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు..రంజాన్ పర్వదినం పురస్కరించుకొని పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో.. సిద్దిపేట మెట్రో గార్డెన్ లో జరిగిన పేద ముస్లిం లకు కిట్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతు సిద్దిపేట ఫౌండేషన్ స్వచ్చంద సంస్థ ఏర్పాటు చేసి 20 ఏళ్ళు అయిన సందర్బంగా ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. గత 20 ఏళ్లుగా పేద ముస్లిం లకు రంజాన్, బక్రీద్ పండగలకు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, గత 20 ఏళ్లుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని కిట్ల పంపిణి చేస్తారు.స్వచ్చంద సంస్థ చేసే సామాజిక సేవా కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని, ఇలాంటి సేవలు అవసరమని ప్రతి సంవత్సరం సిద్దిపేట ఫౌండేషన్ చేసే సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగాలని వారు ఆకాంక్షించారు.. రంజాన్ పర్వదినం సందర్బంగా 300 మంది పేద ముస్లిం లకు నిత్య అవసర సరుకులు పంపిణి చేసారు..ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ నాగరాజు, ముస్లిం పెద్దలు షమీమ్, లయిక్, చాంద్ తదితరులు పాల్గొన్నారు..

# ఏప్రిల్ 2 నుండి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పాదయాత్ర...

- గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా ఆరు గ్యారంటీలు మరియు అభివృద్ధినీ ప్రజలకు వివరిస్తూ అబద్ధాల తో ప్రభుత్వన్ని బాధానం చేస్తున్న ప్రతిపక్షాల కుట్రలను చేదించి నిజ నిజాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ స్థాయిలో పార్టీనీ పటిష్టం చేయాలనే సంకల్పంతో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఏప్రిల్ 2 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలలో, మండల కేంద్రాలలో, గ్రామ స్థాయిలో నిర్వహించే పాదయాత్ర గురుంచి నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 2వ తారీకు న మొదలయ్యే పాదయాత్ర లో ప్రతి కార్యకర్త నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎన్ ఎస్ యు నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ అనుభంద సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల కోర్డినేటర్లు సాకి ఆనంద్, మొహమ్మద్ షాబోద్దీన్ ఉప అధ్యక్షులు సందబోయిన పర్షరం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, నాయకులు, నముండ్ల వినోద్ పాల్గొన్నారు.

# చదువుకుంటున్న విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య

**చట్టం, రామకృష్ణాపూర్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి అబ్రహం నగర్ ఏరియాలోని తన తాత ఇంట్లో నివాసమంటూ చదువుకుంటున్న విద్యార్థి బొమ్మన వినయ్, వయసు (20) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన వినయ్ ఒక అమ్మాయిని ప్రేమించాడని, తననే పెళ్లి చేసుకుంటానని తన తండ్రికి చెప్పడంతో ఏదైనా ఉద్యోగం వచ్చాక పెళ్లి చేసుకోవాలని తండ్రి సముదాయించాడని, ప్రేమించిన అమ్మాయి పెళ్లి చేసుకోవాలని తనను బాగా ఒత్తిడి తెచ్చేదని, ఏలాంటి ఉద్యోగం లేని వినయ్ ఆమెను పోషించలేని స్థితిలో మానసికంగా కృంగిపోయి వారి తాతయ్య ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తన తండ్రి ఇచ్చిన దరఖాస్తులో పేర్కొన్నట్లు అయన తెలిపారు. మృతిడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 130 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 130 మందికి, రూ.32,36,500/ రూపాయల చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్ధిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అలాగే అప్లై చేసుకున్న మొత్తంలో 50శాతం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన జాతి సంస్కృతి, ప్రతిబింబించే విధంగా గ్రామ గ్రామాన జెండా ఎగురవేయాలి

- ముదిరాజ్ జెండాల పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షులు




**చట్టం ఎల్లారెడ్డి:** ఉగాది పండగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే మన తెనుగు జాతి సంస్కృతి, ప్రతిబింబించే విధంగా గ్రామ గ్రామాన ముదిరాజ్ జండా ఎగురవేయాలని జిల్లా అధ్యక్షులు బట్టు విఠల్ ముదిరాజ్ తెనుగు జాతి ( ముదిరాజ్ కులస్తులకు) పిలుపునిచ్చారు శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది "ఉగాది పండగ"కు ముదిరాజ్ జాతి కుల దేవత "పెద్దమ్మ తల్లి" జండాలను పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ అనంతరం ఆయన మాట్లాడుతూ సామూహిక పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు ప్రతీ ఒక్కరికీ ఉగాది పచ్చడిని పంచాలని కోరారు, తెనుగుజాతి తెలంగాణ మూలవాసి జాతిగా పేర్కొన్నారు, యుగ యుగాల నుండి తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉగాది పండగ ప్రత్యేకంగా మన ముదిరాజ్ జాతి ఘనంగా జరుపుకునే సాంప్రదాయం మొదలైందన్నారు, మండల అధ్యక్షులు, కార్యవర్గం & గ్రామ పంచాయితీ పరిది లోని అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గం ఈ ఉగాదిని ఆనందోత్సాహాలతో నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు బాలయ్య ముదిరాజ్, నిజాంసాగర్ మండల గొర్గల్ గ్రామ అధ్యక్షులు పందరి ముదిరాజ్, ఎలారెడ్డి విఠల్ ముదిరాజ్ నాయకులు మరియు గాంధారి మండల ముదిరాజ్ నాయకులు తదితర మండల నాయకులు జండాలను తీసుకెళ్ళారు.

# వీరభద్రయ్య కుల సంఘం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష

- 3గంటలపాటు రామనామ స్మరణ చేయించి ఓలిపించిన
- సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** మేము కూడా భద్రాచల రామయ్య కల్యానానికి గోటి తలంబ్రాలు అందిస్తామని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని వీరభద్రయ్య కుల సంఘం వారు శనివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు నిర్వహిస్తున్న కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామనామాన్ని స్మరిస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు అక్కడే అందజేశారు. భక్తులు మాట్లాడుతూ మేము భద్రాచల రాముణ్ణి దర్శించుకోలేక పోయినా కూడా మేము అందించే ఈ తలంబ్రాలు రామయ్య పాదాల దగ్గరకు చేరడం మేము చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలమో అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మాలో ఇలాంటి రామ భక్తిని కలిగించిన రామకోటి రామరాజు చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబద్రయ్య కులసంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

- ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్



**చట్టం ఆర్మూర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువత ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని ఆలూర్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు ముక్కెర విజయ్ తెలిపారు. యువత ఈ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుని తమ స్వయం సంపాదనను పెంచుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు రుణాలు అందించనున్నారు. జూన్ 2, 2025న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రుణాలను మంజూరు చేయనున్నారన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ. 50,000 లోపు రుణం 100% మాఫీ రూ.1,00,000 లోపు రుణం 90% మాఫీ రూ 2,00,000 లోపు రుణం 60% మాఫీ అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలి. వ్యవసాయేతర యూనిట్లకు 2155 ఏళ్ల లోపు యువత అర్హులు. వ్యవసాయ రంగానికి 60 ఏళ్ల లోపు రైతులు అర్హులు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ పథకాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ముక్కెర విజయ్ పిలుపునిచ్చారు.


# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలిసిన విడిసి సభ్యులు



**చట్టం, బోథ్ :** శనివారం రోజు బోథ్ లో ఉన్న పలు సమస్యలపై శాసనసభ్యులు అనిల్ జాదవ్ వివరించారు. ముఖ్యంగా బోథ్ యువకుల కోసం క్లబ్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని విడిసి అధ్యక్షుడు అల్లాకొండ పోతన్న మరియు వారి బృందం కోరిన వెంటనే తప్పకుండా అతి తొందరలో లైబ్రరీ భవనం నిర్మిస్తారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచారు.మరియు పాత క్లబ్ స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. అలాగే పాత విడీసీ భవనం పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరరూ.ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు అల్లాకొండ పోతన్న,ప్రధాన కార్యదర్శి సాయినాథ్ గౌడ్,కోశాధికారి రాయపల్లి రమాకాంత్, ఉపాధ్యక్షులు సయ్యద్ యాసిన్ మీర్, మెడిచేల్మ ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్, బొడ్డు శ్రీనివాస్, మల్లెపూల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# కుభీర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మారని తీరు..

- తరచూ వివాదంలో కేజీబీవీ పాఠశాల
- మెనూ ప్రకారం విద్యార్థులకు అందని భోజనం
- ఎన్నిమార్లు చెప్పిన పట్టించుకోని అధికార యంత్రంగాం




**చట్టం, కుబీర్:** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రం లోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల) స్పెషల్ ఆఫీసర్ తరచు వివాదాస్పద వార్తల్లో వెలుగులోకి వస్తారు. గత సంవత్సరం ప్రైవేట్ కాలేజీకీ చెందిన కొందరు స్కూల్లో తమ కాలేజీలో చేరాలని ప్రచారం చేశారని అప్పట్లో పలు పత్రికలలో వార్త కథనాలు వచ్చాయి ఈ సంవత్సరం కొందరు మెయిల్ ఆఫీసర్ తో పాటు కొందరు స్కూల్లోకీ వెళ్లడానికి పర్మిషన్ ఇచ్చినందుకు పేరెంట్స్ ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన పలు వార్త పత్రికలలో రావడం వివాదాస్పదంగా మారింది. ఈ సంఘటన మరువక ముందే ఇటీవల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదంటూ ఓ ప్రధాన పత్రికలో కథనం రావడంతో మళ్లీ వివాదంలో స్పెషల్ ఆఫీసర్ చిక్కుకున్నారు. తరచు వస్తున్న కథనాలపై మండల స్థాయి అధికారులు స్పందించి కేజీబీవీ స్కూలు సందర్శించి పరిస్థితిపై ఆరా తీశారు. అంతకుముందు స్థానిక ఎమ్మార్వో విజిట్ లకు వెళ్ళినప్పుడు మేడం లేకపోవడం గమనార్థం విజిట్ కు వెళ్ళినప్పుడు మేడం లేకపోవడంతో కొంత ఆగ్రహానికి గురయ్యారు. అనంతరం ఒక గంట తర్వాత మేడం వచ్చి ఎమ్మార్వోకు కలిశారు. నిర్మల్ డిఈఓ ఆఫీసులో వర్క్ ఉండడం వల్ల స్కూలుకు రావడం లేట్ అయిందని ఎమ్మార్వో కు సంజాయిషి ఇచ్చినట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ కుబీర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ తరచు వివాదాస్పద వార్తల్లో నిలవడంతో తమ పిల్లల పరిస్థితి ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుబీర్ కేజీబీవీ స్కూల్ పై ఇన్ని ఆరోపణలు వస్తున్న జిల్లా అధికార యంత్రాంగం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వచ్చే సంవత్సరం అయినా ఇలాంటి సంఘటనలు పునరుతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కోరుతున్నారు.

# "రాజీవ్ యువ వికాసం" నిరుద్యోగ యువతకు వరం

- ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్



**చట్టం ఎల్లారెడ్డి:** రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు వరం అని ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షుడు సంతోష్ నాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పతాక స్వయం ఉపాధి ద్వారా చాల మంది నిరుద్యోగ యువతకు ఆర్థిక లబ్ధి చేకూరనుందన్నారు. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువత ఏప్రిల్ 05వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని తెలియజేశారు. ఎమ్మెల్యే మదన్మోహన్ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం చేకూరుస్తారన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందు కు "రాజీవ్ యువ వికాసం" పేరుతో కొత్త పథకం ప్రారంభించిందన్నారు. జూన్ 02 వ తారీఖున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు లబ్ధిదారులను ప్రకటిస్తారన్నారు.60శాతం నుండి 80శాతం శాతం వరకు రాయితీ ఉంటుందని ఒక్కో లబ్ధిదారునికి రూ.50 వేల నుండి రూ. 4 లక్షల వరకు మంజూరు అవుతుందన్నారు. కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ కోరారు.

# వందల కోట్ల పైగా రైస్ మిల్లర్ల అవినీతి

- మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్



**చట్టం, భైంసా:** రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు కస్టమ్స్ బిల్లింగ్ రైస్ లో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో గతంలో . ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ్ రావు పటేల్ మన రాష్ట్ర పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి అవినీతిని రైస్ మిల్లుల అక్రమాలపై రైస్ మిల్లుల యాజమాన్యలను కఠిన చర్యలు తిసుకోవాలి అని కోరేరు వందలాది కోట్ల రూపాయల వరకు అక్రమ అవినీతి ఉందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి గతంలో నారాయణ్ రావు పటేల్ తెలియపరిచారు. ఈ విషయం పట్ల మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి అధికారులకు రైస్ మిల్లుల అవినీతిని ఆరికట్టాలి అని ఆదేశించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో అధికారులు అప్రమత్తమై గత 5 నెలల నుండి రైస్ మిల్లులపై దాడులను నిర్వహించారు అయితే ఒకటి కాదు రెండు కాదు వందల కోట్ల రూపాయల వరకు రైస్ మిల్లుల యజమానులు అవినీతికి పాల్పడినట్టు అధికారులు గుర్తించారు కేవలం ముధోల్ నియోజకవర్గంలో వందల కోట్లకు పైగా అవినీతి ఉంటే మన రాష్ట్రంలో ఎంత అవినీతి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## మండల విద్యాధికారి సేవలు అమోఘం



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండల విద్యాధికారి విద్యాభివృద్ధికి చేసిన సేవలు అమోఘమని మండల ఉపాధ్యాయులు కొనియాడారు. ఈనెల చివరలో పదవీ విరమణ పొందుతున్న ఎల్లారెడ్డి MEOవెంకటేశం ను ఎం.డి.ఓ ప్రకాష్ మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుంచి విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు ఎంఈఓ వెంకటేశం సేవలను కొనియాడారు. ఎండిఓ ప్రకాష్ మాట్లాడుతూ.. 15 సంవత్సరాల పాటు మాతో, అందరి ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ మండలంలోని విద్యా పురోభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారన్నారు. జిల్లాలోనె మన ఎల్లారెడ్డి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ఘనత ఎంఈఓ కి దక్కుతుంది అని ప్రశంసించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. మన ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. తన సుదీర్ఘ ఎంఈఓ ప్రస్థానంలో సహకరించిన ఎల్లారెడ్డి మరియు నాగిరెడ్డిపేట్ మండలాల ఎమ్మార్సీ సిబ్బంది అందరికీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో MNO రాజులు, ఉపాధ్యాయ సంఘనాయకులు శ్రీనివాస్, వినయ్ కుమార్, వెంకటయ్య, ముజీబోద్దీన్, ఆంజనేయులు, దాసిరామ్, నాగరాజు; అనిల్, లక్ష్మణ్, షాకీర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు...

- **రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**



చట్టం సిద్దిపేట ప్రతినిధి : తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నాను. ప్రజా పాలనలో తీసుకున్న అనేక కార్యక్రమాలు ప్రజల బాగు కొరకు ప్రజలకు మంచి జరగాలని భవిష్యత్ పునాది ఉగాది పండగ ఉండాలి . ఉగాది పండగ పూట సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్నాము. ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సంక్షేమము అభివృద్ధి జోడెద్దుల లాగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలంతా పాడి పంటలతో సమృద్ధి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్న ప్రజలందరికీ వృత్తి పరంగా, వ్యవహార పరంగా తెలంగాణ రైజింగ్ తెలంగాణ గా ముందుకు కొనసాగాలని ఉగాది పండగ మన అందరికీ శుభం కలగాలని ఈ విశ్వావసు నామ సందర్భంగా ఉగాది శుభాకాంక్షలు..

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సిద్దిపేట లో సంఘీభావం తెలిపిన

- **తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం....**




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భారతదేశంలో వివిధ మతాలు కులాలకు చెందిన పౌరులు నివసిస్తున్న లౌకిక భారతదేశంలో ఏ మతానికి చెందిన పూజా మందిరాలు ఆ మత విశ్వాసుల ఆధీనంలో నిర్వహణ సభ్యులను నియమించుకొని ఆ మందిరాలను రక్షించుకుంటూ అభివృద్ధి చేసుకుంటున్నారు అనేది సత్యం అవసరం కూడా. కానీ బుద్ధగయలో మహా బోధి విహార్ బౌద్ధుల ఆధీనంలో కాకుండా బ్రాహ్మణులు చేజిక్కించుకునే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అక్కడ బౌద్ధ ధర్మానికి వ్యతిరేకమైన చర్యలు జరుగుతున్నాయి బౌద్ధులకు పూజనీయమైన ఆ స్థలాన్ని మరియు మందిరం పాలక మండలిలో కేవలం బౌద్ధులే పాలకమండలి సభ్యులుగా ఉండాలని చేస్తున్న ఆందోళనకు భారతీయ బౌద్ధ మహాసభ మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధులు బౌద్ధ బిక్కులు గత 45 రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు అట్టి ఆందోళనకు మేము డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సిద్దిపేట లో సంఘీభావం తెలిపినము ..ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం. జిల్లా అధ్యక్షులు శంకర్ ఉపాధ్యక్షులు రేణుక అడ్వకేట్ మైల తిరుపతి కోశాధికారి సాయిబాబా గారు సభ్యులు మన్నే గంగోత్రి జిల్లా కార్యదర్శి సునీత మరియు సభ్యులు తిరుపతిరావు ఎల్లేష్ ఉప్పర లయపులే దొడ్డి నాగరాజు, సాయి తేజ, గుజ్జుక రమేష్, సంతోష్, మేరుగు బద్దిరాజు పాల్గొన్నారు..

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా



**చట్టం ఎల్లారెడ్డి:** సిసి రోడ్డు పనులు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా సిసి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లను నిర్మిస్తున్నారు. శనివారం మండలంలోని వెల్లుట్ల పేట గ్రామ సౌకర్యార్థం రూ.15 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు సూచించామన్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంట అంజయ్య మాట్లాడుతూ.. తమ గ్రామ సౌకర్యార్థం రూ.15 లక్షల రూపాయల సీసీ రోడ్లకు నిధులను మంజూరు చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ కు వెల్లుట్ల పేట గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పెంట అంజయ్య, విశ్వనాథం, గౌరిశెట్టి కిషన్, బంధం భూమయ్య, కొయ్యల రాజా గౌడ్, కరిచివుల రాజు, బట్టి సాయ గౌడ్, మల్లేష్, డా:నరేందర్, బొల్లు రాజులు, కొట్టాల రాములు, బట్టి కిషన్ గౌడ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు




**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో భూపాలపల్లిలో స్థానిక పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో వివిధ రంగాల్లో నైపుణ్యత గల వారికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందచేస్తున్నట్లు వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్య క్షులు కోలుగూరి సంజీవ రావు అన్నారు ఉగాది రోజు జరిగే ఈ కార్యక్రమంకి భూపాలపల్లి శాసన సభ్యులు శ్గండ్ర సత్యనారాయణ రావు మరియు ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ శ్రఅయిత ప్రకాశ్ రెడ్డి విశిష్ట అతిథి రాహుల్ శర్మ జిల్లా కలెక్టర్ చే ఇవ్వబడుననికార్యక్రమ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు నాయినేని సంపత్ రావు JBD సొసైటీ అధ్యక్షులు శ్శిరికొండ తిరుపతి రావుకార్యక్రమ కన్వీనర్ కొలుగూరి సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా సినీ హాస్య నటుడు ఆర్ ఎస్ నంద ప్రముఖ కవులు రచయితలు కళాకారులచే వివిధ అంశాలపై ప్రదర్శనలు ఉంటాయని అలాగే ప్రపంచ ఇంద్రజాల ప్రదర్శకులు మార్త రవి గారిచే మేజిక్ షో నిర్వహించటము జరుగుతుందన ఈ కార్యక్రమం మధ్యాహ్నాము 2 గంటలకు ప్రారంభమై 6 గంటలకు ముగుస్తుందని సంజీవ రావు తెలిపారు.

# బెల్ట్ షాప్ లపై నిఘా ఎక్కడ...?


- **గ్రామాల్లో పేదోడి కడుపు కొడుతున్న బెల్ట్ షాపులు...?**
- **గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల జోరు...**
- **ఎక్సైజ్ అధికారుల జాడ ఎక్కడ...?**



**చటం కొల్చారం :** గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. రోడ్ల పైనే గ్లాసులు గలగలలాడుతున్నాయి. వందల సంఖ్యలో వెలసిన బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. మండల పరిధిలో వీధికి ఒక బెల్టు షాపు. పేరుకె కిరాణా దుకాణం.. నడిపేది మద్యం బెల్ట్ దందా. షాపు నిర్వాహకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా.. జోరుగా సాగుతోంది. కొల్చారం మండలం వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు హద్దు అదుపు లేకుండా వెలుస్తున్నాయి.. మద్యం క్రయ విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్ట్ షాపుల్లో మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు, ఈ పని మాది కాదన్నట్టు నేల నాడు వారి మామూళ్లు రాకపోవడంతో అప్పుడు ఏదో దాడి చేస్తున్నట్టు నటించి వారి మామూళ్ళు వారికి రాగానే ఆ పక్క కన్నెత్తి చూడరని ప్రజలు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ పరివేక్షణ తనిఖీలు లేకపోవడంతో బెల్టు షాపు నిర్వాహకులకు హద్దు అదుపు లేకుండా అధిక ధరలకు అమ్ముతూ మమ్మల్ని ఆపేది ఎవరు, అంటూ ఎక్సైజ్ శాఖ వారికి సవాల్ విసురుతున్నారు. కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడి కష్టాన్ని మద్యం నిర్వహకులు దోసుకుంటున్నారు. మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో ఐదు నుండి పది బెల్టు షాపులు హద్దు అదుపు లేకుండ షాపులనిర్వహణ కొనసాగుతుందంటే, ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవచ్చు.గ్రామాల్లో ఎవరైనా చూస్తే కిరాణా దుకాణం లేదా హోటల్ అందులో నడిపేదంతా మద్యం వ్యాపారమే అందులో కూర్చోవడానికి మళ్లీ సిట్టిం గులు..వైన్ షాపులకె సిట్టింగులు లేవనే అధికారులు..బెల్ట్ షాపులు మాత్రం గ్రామాల్లో సిట్టింగులతో కొనసాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులు సమయపాలన లేకుండా, తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మటం వల్ల గొడవలకు కారణం అవుతున్నాయి. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా, నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో రోడ్డు మీద పడి తొర్లుతున్నారు. వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు పైన రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెటళ్లు, కిరాణా షాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల బెల్ట్ షాపుల వారికి ఒక బాటిల్ పైన రూ.10 అదనంగా తీసుకొని విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారులు దేవాలయాల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి, గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా, సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తు లో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపులు నిషేధించే శాఖ పని చేయనప్పుడు ఆ శాఖకు జీతాలు ఎందుకని సామాన్య ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను రూపంలో నగదును ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ ఎందుకు పని చేయటం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు జరుగు తున్న గాని ఏమాత్రం బాధ్యత లేకుండా సంబంధిత శాఖ వ్యవహరిం చటం ఆశాస్పదంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. గ్రామాల్లో మహిళలు వారి భర్తలకు ఎంత చెప్పినా తాగుడు మానకపోవడంతో వారు చేసేదేమీ లేకపుట్టింటికి వెళ్ళి పోతున్నారు. దాంతో భర్తలుమరి తాగుడుకు బానిసై రోడ్లపైనే తొర్లుతున్ న్నారు. కాయ కష్టం చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. దీంతో వారి పిల్లలు కూడా తల్లిదండ్రులకు దూరమై రోడ్డున పడుతున్నారు. ముఖ్యంగా యువత కూడా మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం ఏమిటని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకనబద్దులు కావాలి

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి అన్నారు జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ఈ కార్యక్రమంలో కార్యకర్తలు విధిగా పాల్గొనాలని మండల కేంద్రాలనుండి గ్రామాల వరకు పాదయాత్ర చేయడానికి రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు త్వరలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని ఈ సమావేశం విజయవంతం చేసి అందులో తీసుకునే నిర్ణయాలకు అనుకూలంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని వెంకటస్వామి కోరారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణబద్ధులై ముందుకు సాగాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. జై బాపు జై భీమ్ జై సమావిధాన్ కార్యక్రమ సన్నాహక సమావేశం కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి అధ్యక్షతన జగిత్యాల జిల్లా కేంద్రం ఇందిరా భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్దించిన తొలినాళ్ళలో దేశ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగాన్ని రచించారని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించకుండా స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని దీన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు కూడా ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, మేట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల, మేట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, తీపిరెడ్డి అంజిరెడ్డి, కోరుట్ల, మేట్ పల్లి పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, జెట్టి లింగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ వెంకట్రావు దేశాయ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తోట...



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన వెంకట్రవ్ దేశాయి శనివారం నాడు మృతి చెందారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యేకు జుక్కల్ కార్యకర్తలు ఎమ్మెల్యేకు తెలియజేయదంతో హుటాహుటిన నియోజకవర్గ పర్యటనలో ఉన్నా ఎమ్మెల్యే మధ్యలోనే పర్యటనలను ముగించుకుని మండలంలోని బస్వాపూర్ గ్రామానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు తరలి రావడం జరిగింది. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మృతుడు వెంకట్రావు దేశాయి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ కష్టపడే తత్వం కలిగిన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తను కోల్పోయామని తనకు సదా మిత్రుడుగా ఉన్న వెంకట్రావు దేశాయ్ మృతి పట్ల తనకు కలిసిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా జుక్కల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లాడేగావ్ సతీష్ పటేల్ మాట్లాడుతూ తన గురువుగా భావించి వెంకట్రావు దేశాయ్ మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందని కన్నీరు పర్యంతమయ్యారు.

## ఫోటో గ్రాఫర్ యూనియన్ సర్వసభ్య సమావేశం



**చట్టం . జీలుగుమిల్లి:** జీలుగుమిల్లి మండలం ఫోటో& వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశము శనివారం కామయ్య పాలెం లో జరిగింది, జంగారెడ్డిగూడెం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల స్వీయ దర్శకత్వంలో రూపొందించిన బిపి హ్యూమన్ అనే లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది, ఈ సందర్భంగా నవీన్ లొట్ల కు మరియు DOP రాజ్ కిరణ్ లకు యూనియన్ తరపున సన్మానాన్ని చేసి వారిని అభినందించటం జరిగింది 303కు పైగా చిత్రాలు పోటీలో ఉండగా జంగారెడ్డిగూడెం యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల తీసిన బిపి హ్యూమన్ అనే షార్ట్ ఫిలిం కు అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని యూనియన్ పెద్దలు మరియు సభ్యులు కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీదేవి కలర్ ల్యాబ్ యజమాని చిలుకూరి సూర్య పాండురంగ గారు యూనియన్ అధ్యక్షులు G. రవి గారు వైస్ ప్రెసిడెంట్ R. సత్యనారాయణసెక్రటరీ N. శ్రీను గారు ట్రెజరర్ దుర్గ ప్రసాద్ గారు గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు గౌరవ సలహాదారులు K.నాగరాజు గారు జాయింట్ సెక్రెటరీ వినోద్ ఆర్గనైజర్ శ్రీను PRO& ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సెక్రెటరీ ప్రదీప్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై సూరిబాబు గారు మరియు యూనియన్ సభ్యులు బాలు, జాన్, నాగేంద్ర, సురేష్ నాయుడు, ఆర్కే, మిథున్ సాయి, ఉదయ భాస్కర్, సాయి, మహేష్, హేమల్, వి నాగరాజు అందరూ పాల్గొన్నారు.

## అంగడి కిష్టపూర్ గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష

- **భద్రాచల రామయ్యకు మా తలంబ్రాలు మా అదృష్టం**
- **రామకోటి రామరాజు సేవలు అమోఘం అన్న బల్లి శ్రీనివాస్**



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామానికి తలంబ్రాలు, కళాశాలు తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారిని స్వాగతం పలికారు. అనంతరం శివాలయం వద్ద భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి జెలియజేశారు. ఈ సందర్భంగా శివాలయం అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న నిర్విరామ ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని మా గ్రామానికి రెండోసారి తలంబ్రాలు తీసుకురావడం అదృష్టం అన్నారు. భక్తులు మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, నారెడ్డి వెంకట్ రెడ్డి, మైపాల్, అర్చకులు వెంకట్ నర్సింహా శర్మ, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలిలో నిరుద్యోగ కళాకారుల గురించి మాట్లాడటం సంతోషకరం

- **ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను ఆదుకోవాలి**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని అసెంబ్లీలో సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, శాసనమండలిలో ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిలు మాట్లాడడం సంతోషకరమని నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు పిన్నింటి దాసు, కుంచం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజా గొంతుకలై పాడిన కళాకారులకు చాలామందికి నేటికీ ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ విషయాన్ని గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులను ఆదుకుంటుందని తమకు తప్పకుండా ఉద్యోగాలు కల్పిస్తుంది అనే నమ్మకం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని... లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలకు సైతం సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు విదుమౌళి, మురళీ, ఐలయ్య పలువురు పాల్గొన్నారు.

## హంస వాహిని పాఠశాలలో ఉగాది వేడుకలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని హంసవాయిని కాన్సెప్ట్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలను జరుపుకున్నారు శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగ శుభ సందర్భంగా షడ్రుచులుతో కూడిన పాయసం తయారుచేసి విద్యార్థులకు పంచారు. అంతకుముందు ఆంగ్లది నూతన సంవత్సరం ప్రకారం గుడి పడవ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక దుస్తులు అలంకరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు అనేక ఆటపాటలతో అలరించిన విద్యార్థులు పలువురుని ఆకర్షించాయి అనంతరం పంచాంగ శ్రవణ పట్టణం వేద పండితులతో చదివి వినిపించారు ఆసక్తిగా విద్యార్థిని విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓంకార దేశాయ్, ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు మరియు సోలార్ లైట్లు పంపిణీ



**చట్టం జుక్కల్ ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో పడం పల్లి గ్రామంలో ఈరోజు మార్పు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు మరియు సోలార్ లైట్లు పంపిణీ చేయడం జరిగింది జుక్కల్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది పరమేష్ యాదవ్ భీమ్రావు లింగం బస్వంత్ జిపి సెక్రెటరీ గంగాధర్ జుక్కల్ యూత్ ఫోరం అధ్యక్షులు గైక్వాడ్ విఠల్ దేవదాసు మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మరియు మరియు గ్రామ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఉగాది పండుగ విశిష్టత

▶ **జీవిత పరామార్ధం తెలిపే తొలి పండుగ**

**చట్టం బీబీపేట్** :.తెలుగువారి తొలిపండుగ. ఉగాది అంటే యుగం ఆరంభం అని అర్థం.ఈ ఉగాది విశ్వావసు నామ సంత్సరం చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజుబ్రహ్మ సృష్టిని ప్రారంభించారనే నమ్మకంతో కలియుగం ప్రారంభం అయింది అనేది ప్రతీతి.సోమకుడు వేదాలను తస్కరించిన వేళ విష్ణువు 'మత్స్య అవాతరం 'ధరించి బ్రహ్మకు తిరిగి అప్పగించడంతో ఉగాది ఆచరణ లోకి వచ్చింది అని పురాణాలు తెలుపుతున్నాయి. సూర్యో దయం వేళా బ్రహ్మరాశులు ,ఘడియలు ,గ్రహాల, నక్షత్ర, ఋతు, మాసాలు, వర్షధికాలను ప్రసాదించాడు. ఉగాది విశిష్టత గమనిస్తే తెలుగు వారే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలో కూడా జరుపు కుంటారు. ఉగాది అనగా నక్షత్ర గమనం, యుగం అనగా ద్వయం, ఉత్తర, దక్షిణాయనముల ద్వయం. ప్రపంచం యొక్క జన్మ ఆయుష్షులుకు ప్రారంభం అయినట్లుగా నమ్ముతారు . ప్రకృతికి ఉగాది కి చాలా సంబంధం ఉంది. శిశిరంపోయి వసంతం ప్రారంభం అవుతుంది . కొత్త జీవితానికి నాంది లేదా మొదలు చారిత్రక కారణంతో చూస్తే శాలివాహన చక్రవర్తి తన శౌర్యపరాక్రమాలతో యుగ కర్తగా బాసిల్లిన కా రణంగా ఆ యోధుని జ్ఞానపా కార్ధంపండుగ గా ఆచరించ బడుతుంది. అనేది చారిత్రకవృత్తాంతం ఉగాది జగత్తులో చైతన్యాన్ని రగల కొల్పి మానవాళిలో నూతన ఆశయాలను అంకురింప చేసే శుభదినం. ఒక తెలుగు సంప్రదాయంలోనే కాకుండ మరాఠీలు గుడిపద్వాగాను, తమిళులు పుత్తండాగాను, మళయిళులు విషు గాను, బెంగాళిలు పాయా లా బైశాక్ గాను జరుపుకుం టారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మనిషి జీవితంలోని అత్యంత పోషకాలు, విటమిన్ ల సమతుల్యంతో పాటు వేసవి తీవ్రతను శరీరంలో తగ్గించి చలువను కలిగిస్తుంది. ఆరోగ్య ప్రదాయిని,పంచాంగ శ్రవణం కూడా అన్ని రాశులు వారికి అనుకూల,ప్రతికూలపరిస్థితులనుతెలిపి ,ధైర్యాన్ని,నమ్మకాన్ని కల్పిస్తుంది. విశ్వావసు నామ సంత్సరం విశ్వ ఐక్యతను చాటాలని కోరు కుంటూ,శిశిర రుతువులో రాలి న ఆకులు పునర్జీవనం పొంది నట్లు ప్రకృతిని రక్షిస్తూ, ప్రతి జీవి మనుగడకు ప్రకృతి రక్షించే పారమార్ధం ,విశ్వ మానవ శ్రేయస్సును కాంక్షించే పండుగే ఉగాది.




## మోడల్ స్కూల్‌లో ఉగాది, రంజాన్ వేడుకలు



**చట్టం: శంకరపట్నం** : శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శ్రీ విశ్వావసు ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల కోసం బాలకవి సమ్మేళనం, రంజాన్ మాసం గురించి ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. ముస్లిం విద్యార్థులతో కలిసి అందరూ ఆత్మీయంగా 'అలైబలై' తీసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. సరిత మాట్లాడుతూ, "చైత్ర మాసంలో ప్రకృతి అందంగా విరబూస్తుంది. ప్రకృతిలో వచ్చే మార్పుల వల్లే చైత్రమాసాన్ని మధుమాసంగా పిలుస్తాం. అలాగే జీవితం తేనెలా మధురంగా సాగాలని ఉగాది పండుగ చెబుతుంది. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనది. ఇది ఉపవాస దీక్షలకు ముగింపు రోజు. భారతదేశంలో ఏ పండుగైనా మానవాళి శ్రేయస్సు కోసమే జరుపుకుంటారని" అన్నారు. వేడుకల్లో భాగంగా ఆరు రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్, డా. మహేందర్, వనజ, ఎస్. రజిత, రజని, కనక లక్ష్మి, రాధా, స్వప్న, జ్యోతి, మధుకర్, రమణారెడ్డి, సంపత్, పీఈటీలు మోహన్, తిరుపతి, కంప్యూటర్ ఆపరేటర్ సమయలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలి



**చట్టం :శంకరపట్నం** : శంకరపట్నం మండల పరిధిలోని మెట్పల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక తహసీల్దార్ బత్తుల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భాస్కర్ మాట్లాడుతూ, అంటరానితనం నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని, దేవాలయాలలో, పాఠశాలల్లో, గ్రామంలో అన్ని కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, గ్రామంలోని యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఎవరైనా కులం పేరుతో దూషించినా లేదా వేధించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ సుధాకర్, దళిత నాయకులు దాసరపు భద్రయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనుక శంకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ రవి, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి ఓదెలు, అంతడుపుల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, మహిళలు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ఆదివాసీ బహిరంగ సభను విజయంతం చేయండి



**చట్టం గంగారం:** శనివారంరోజున గంగారం మండల కేంద్రంలో తుడుం దెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం హాజరైనారు కలపత్రం ఆవిష్కరించి.మాట్లాడుతూ. ST వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి 2025 ఏప్రిల్ 17వ తేదీన ఇల్లందు లో జరిగే ఆదివాసి బహిరంగ సభను విజయవంతం చెయ్యలని కోరారు ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్నియమించాలనే డిమాండ్ తో భద్రాది కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండల కేంద్రంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు ఆదివాసి బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది.తేదీ:1742025న మధ్యాహ్నం మూడు గంటలకు ఇల్లందు మార్కెట్ యార్డ్ నుండి ర్యాలీ మొదలవుతుంది. సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ జరుగుతుంది. కావున ఆదివాసి దొర పటేళ్లు, ఆదివాసి విద్యార్థులు, మహిళలు,నిరుద్యోగులు,ఉద్యోగులుఆదివాసి ఉద్యమకారులు, ఆదివాసి ప్రజా ప్రతినిధులు,M. P. T. C లుZ. P. T. Cలు M. P. Pలు, సర్పంచులు, ఆదివాసి ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి ఇంటికొక మనిషి తరలి రావాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ నుండి పిలుపునిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పెనక వెంకన్న తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కల్తీ రమేష్ దొర పటేళ్ల సంఘం అధ్యక్షులు బీర బోయిన సమ్మయ్య తుడుం దెబ్బ మండల ఉపాధ్యక్షులు ఈసం శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ పాటశాల లో ముందస్తు ఉగాది వేడుకలు

**చట్టం రామగుండం :** ఉషోదయ పాటశాల కరస్పాండెంట్ కొత్త శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శ్రీ విశ్వావసు నామ ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. పాటశాలలోని చిన్నారులు ఆట పాటలతో ఉగాది పచ్చడి, బక్షాలతో , పూలు పండ్లతో సంబురాలు చేసుకుని ఒకరికి ఒకరు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ హైస్కూల్ కరస్పాడెంట్ కొత్త శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ట్ మేడం శైలజ, ఏడ్విన్, శ్రీలక్ష్మి, భాగ్య లక్ష్మి, తిరుమల ఇంకా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆసుపత్రి అభివృద్ధి కమిటితో ప్రత్యేక సమావేశామైన ఎమ్మెల్యే



**చట్టం కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని అభివృద్ధి కమిటితో ప్రత్యేక సమావేశంలో భాగంగా అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెబ్లీలో చర్చించానని, త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. టీజీఐఐసీ అధికారులతో మాట్లాడి త్వరగా ఆక్సీజన్ ప్లాంట్ ఇన్స్టాల్ చేయాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పెషేంట్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. త్వరలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి అవసరమయ్యే శానిటేషన్ స్టాఫ్ ను నియమించాలని కోరుతానని తెలిపారు. డయాలసిస్ వ్యాధి గ్రస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సూపరేండెంట్ తో మాట్లాడి బీడీఎస్ దంత వైద్యులు ఉన్నందున వారికి అవసరమయ్యే పరికరాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీత, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ వినోద్, తదితరులు ఉన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన 8,74,000/ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయల విలువగల 43సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు. 700,812/ఏడు లక్షల ఎనిమిది వందల పన్నెండు రూపాయల విలువగల ఏడు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్. అనంతరం మేట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటితో ప్రత్యేక సమావేశామైన సందర్భంగా అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నఆసుపత్రి నూతన భవనం గురించి అసెబ్లీలో చర్చించానని, త్వరగా పనులు పూర్తి చేసి మా మేట్ పల్లి ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత ఉండటంతో వెంటనే టిఎస్ఎంఐడిసి అధికారులతో మాట్లాడి వెంటనే మందుల కొరత లేకుండా చూడాలని కోరారు. ఆసుపత్రిలో సాధారణ కాన్పుల సంఖ్య పెరిగేలా, గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చి సాధారణ కాన్పుల సంఖ్య పేరుగేలా చూడాలని డీఎంహెచ్ఓ ని కోరారు. జిల్లా ఆసుపత్రి సూపరెండెంట్ తో మాట్లాడి మేట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మరింత మంది వైద్యులను కేటాయించాలని కోరారు. ఇప్పటికే పదుల సంఖ్యలో అసెబ్లీలో, ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేయాలని కోరినానని తెలిపారు. నూతన ఆసుపత్రి పనులు రెండు మూడు నెలల్లో పూర్తి అవుతుందని ఆశాభావం వ్యకం చేశారు. పేద ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర




**చట్టం నేరడిగొండ** : నేరడిగొండ మండల కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ లక్ష కిలోమీటర్ల రథయాత్ర కరపాత్రాలను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల రథయాత్ర చేస్తున్నారని అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 14న మాభూమి రథయాత్ర ప్రారంభ సభతో మొదలై తెలంగాణలో ఉన్న 33 జిల్లాలు 612 మండలాలు 12వేల గ్రామాలలో మూడు సంవత్సరాల పాటు మూడున్నర కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు చైతన్యం చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా బీసీ ఎస్సీ ఎస్టీల ప్రభుత్వాన్ని ఏర్పాటు దిశగానే ఈ యాత్రను కొనసాగిస్తామని, బడ్జెట్ లో 30% విద్యకు 30% వైద్య రంగానికి 30 శాతం ఉపాధి రంగానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని భూమి మానవుడికి ఆత్మగౌరవాన్ని అధికారాన్ని ఆహారాన్ని ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది అని కానీ ఇప్పుడున్న పాలకులు అది లేకుండా చేస్తున్నారని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంగయ్య సంతోష్ ఖదీర్ భూమన్న ప్రవీణ్ అడెల్లు తదితరులు పాల్గొన్నారు.

## "విశ్వావసు"లో విజయాలు సిద్ధించాలి

▶ **జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు..**

▶ **మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...**




**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు సిద్దిపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ.. ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటూ... తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వా వసు నా విశ్వం అంత ఆనందం తో విరిజిల్లాలని ఆకాంక్షించారు.విశ్వా వసు అంటే విశ్వాసం, నమ్మకమని అదిశగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వాలు నిలుపుకోవాలన్నారు.. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాదించి పురోగమనంలోకి వచ్చింది.. ఈ పదిహేను నెలల్లో ప్రజా సంక్షేమ రాష్ట్ర అభివృద్ధి పేరు ప్రతిష్ట లు తిరుగోమానం లోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ గారి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తో ఈ మండు టెండల్లో చెరువులు, చెక్ డ్యామ్ లు మత్తళ్లు దుంకుతున్నాయని.. కొంత ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి తో క సాగు నీటి ఇబ్బందులు తలెత్తి రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు...ఈ యేటా వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు..

## టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్:** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ పాల్గొన్నారు, రంజాన్ మాసం సందర్భంగా మైనార్టీ సోదరులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో, మైనార్టీ పెద్దలు యువకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల సీనియర్ నాయకులు నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, మంగలి సాయిలు, మోసిన్,వెంకట్ సార్, సాయిబాబా ,భాస్కర్ ,అల్లం రాములు, షఫీ, మోచే గణేష్, లక్ష్మణ్, ధార వెంకటి, శివసూరి నరసింహులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2025 26 వ విద్యా సంవత్సరానికి గాను 6 వ తరగతి , 9 వ తరగతిలో ఖాళీలు గల సీట్లకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ జానకి రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు నవోదయ విద్యాలయ వెబ్ సైట్ www.navodaya.gov.in నందు ఫలితాలను చూసుకోవాలని సూచించారు.అర్హత సాదించిన 6వ తరగతి విద్యార్థులు ఏప్రిల్ 2 వ తేదిన,9 వ తరగతి విద్యార్థులు విద్యార్థులు ఏప్రిల్ 4వ తేది నాడు నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని కోరారు.

## అమావాస్య సందర్భంగా బైరామల్ గూడలో అన్నదానం



**చట్టం, ఎల్బీనగర్:** అమావాస్యను పురస్కరించుకుని బైరామల్ గూడలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బైరామల్ గూడకు చెందిన కొక్కొండ ప్రకాష్,కొక్కొండ వైకుంఠం, చిత్తనూరు ఆంజనేయులు, కొక్కొండ చంద్రశేఖర్, డిఆర్ ప్రసాద్, శ్రీకాంత్, మాధవి, రమేష్ మంచుకంటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని వారు అన్నారు. తాము ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం, ఆత్మసంతృప్తి కలుగుతుందని వారు అన్నారు.పేదలకు, అన్నార్తులకు అన్నదానం చేయాలని సదుద్దేశంతో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.అన్న సంతర్పణ చేసిన వారికి, వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, వారు చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని అన్నార్తులు ఆకాక్షించారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం కేక్ కట్ చేసిన తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు కు భారతరత్న బిరుదు వెంటనే ప్రకటించాలని కోరుతూ అలాగే పార్టీ స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన ఘనత మన ఎంటీఆర్ అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన చరిత్ర సృష్టించిన ఘనత ఎంటీఆర్ ది, అలాగే రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు పురుషులతోపాటు సమాన హక్కు, పక్కా గృహ నిర్మాణ పథకము, మహిళా రిజర్వేషన్, బడుగుబలహీన వర్గాల రిజర్వేషన్, మండలిక వ్యవస్థ రద్దు, మన రాష్టంలోనే ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించిన ఘనత మన తెలుగుదేశం పార్టీ ఎంటీఆర్ హయాంలో జరిగిందని అలాగే తెలుగు ప్రజలకు రాజకీయ అవగాహన కల్పించిన ఘనత కూడా ఎంటీఆర్ దే, అని అలాగే ఇలాంటి ఎన్నో పథకాలు చిరస్థాయిగా నిలబెట్టిన ఘనత మన తెలుగుదేశం పార్టీదే అని ప్రవీణ్ కుమార్ అన్నారు. అలాగే కోరుట్ల నియోజకవర్గంలోని మేట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. అలాగే వెంకట్రావు పేటలో ఏంటీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాతర్ల విజయ్ కుమార్, గజం ఆనంద్, గజ్జెల్లి రాజా గణేష్, మచ్చ లక్ష్మిపతి, ట్రేడ్ రాజ్యం రాజా నరేందర్, చలిగంటి నర్సింగం, నర్సయ్య, ఎండి రఫీ, విజయ్, తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు మల్లీశ్వరి, శాంత, కళ్యాణి, శైలజ, పద్మ, రాణి, విజయలక్ష్మి, జ్యోతి, దివ్య, సోని, శిరీష, తెలుగుదేశం పార్టీ అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు





**చట్టం ఎల్లారెడ్డి:** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని "మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ" అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్ పట్టణ కేంద్రంలోని సయ్యద్ మీర్ రైస్ మిల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన "మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ" ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు 'ఆత్మీయ తమ సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం ప్రార్థనలు జరిగాయి, ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించి దీక్షను మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ విరమింపజేశారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, మాజీ జడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, సయ్యద్ ఆరిఫ్, మాజీ ఎంపిటిసి షేకావత్ అలీ, గయాజొద్దీన్, అడ్వకేట్ నాగం సాయిబాబా మరియు బిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి తదితరులున్నారు.

## హైమాక్స్ లైట్లు ప్రారంభం



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలోని మైనార్టీ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సహకారంతో హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మం, సాయిలు, మైపాల్ రెడ్డి చాంద్,షర్ఫుద్దీన్ తదితరులు ఉన్నారు.

8

@ChattamTV

ఆదివారం

30.03.2025

CHATTAM NEWS

చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ప్రతి ఒక్కరికి పదవి విరమణ పొందడం సహజం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా నందు ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయబోతున్న వాణిజ్య (కామర్స్) శాస్త్ర అధ్యాపకులు గుంత సుధాకర్ కు సన్మాన మహోత్సవ కార్యక్రమం కళాశాలకు సెలవుల వస్తున్నందున ముందుగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల యజమాన్యం మారు తెలిపారు శనివారం కళాశాలలో ఏర్పాటు సన్మాన మహోత్సవ కార్యక్రమం చేయడం జరిగినది ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మన కళాశాలకు సుధీర్ఘ సేవలందించి కళాశాల ఎటువంటి వసతులు లేనటువంటి సమయంలో కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విద్యార్థులు ఉన్నతికై నిరంతరం కృషిచేసి ఎందరో స్థానిక నాయకుల మన్ననలు పొంది ఇటు అధ్యాపకుల పట్ల నిరంతరం సానుకూల స్వభావంతో వారిని ప్రోత్సహిస్తూ ఒక స్థితప్రజ్ఞుడిగా ఎందరో విద్యార్థుల కు ఆదర్శనీయుడుగా నిలిచి కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ రావడంలో తాను ఎంతో కృషిచేసి ఈరోజు ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి సదా ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని వారన్నారు. వారు ఈ కళాశాలకు చేసిన సేవలను మాటలలో చెప్పలేమని వారి అవసరం ఎంతో ఈ కళాశాలకు ఉందని అటువంటి వారు ఈ కళాశాలను ఎప్పటికీ గుర్తుంచుకొని అవసరమైతే వారి సేవలు అందించాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐడి కళాశాల, నిర్మల్ ప్రిన్సిపాల్ డా యం సుధాకర్,డా. యు గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, డా. భీమ్ రావు డా. పీజీ రెడ్డి. డా. శంకర్ యు యు రవికుమార్ ఇతర అధ్యాపకులు మరియు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు అందించారు ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

## రామాలయంలో ప్రత్యేక పూజలు



**చట్టం రామగుండం :** బ్యాంకాక్ లో భూకంప ప్రమాదంలో రామగుండం శాసనసభ్యులు రాజఠాకూర్ మక్కాన్సింగ్ సతీమణి మనాలి రాజఠాకూర్, వారి కూతురు కుమారులు, ముక్కోటి దేవుళ్ళ ఆశీర్వాద బలంతో రామగుండం ప్రజల ఆశీస్సులతో క్షేమంగా ప్రమాద బారి నుండి బయటపడ్డందుకు గాను ఆ దేవుళ్ళకు కృతజ్ఞత్తగా స్థానిక రామాలయంలో ఆ సీతారామ చంద్రులకు ఆంజనేయ స్వామికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అలాగే శివాలయంలో స్వామివారికి అభిషేకం చేసి బిల్వార్చన చేయించారు. రామగుండం మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, మాజీ కార్పొరేటర్ ఉమాదేవి సాంబమూర్తి, జ్యోతి, రజిత, శంకరక్క, అనసూయ, సంధ్య, k స్వప్న, లీలావతి, గౌరీదేవి, స్వప్న, వనిత,అధిక మహిళలు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న ఎన్.ఎస్.ఎస్ శిబిరం...



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీంగల్ ఆధ్వర్యంలో, జగీర్యల్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వేసవికాలం ప్రత్యేక శిబిరం రెండవ రోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ సతీష్, మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పడిగల్ సుదర్శన్ మాట్లాడుతూ జాగిర్యాల పాఠశాలలో, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు వీధులు శుభ్ర పేర్చరు మరియు ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థల పరిశీలన...



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా ప్రార్థన స్థలం వద్ద అంజుమాన్ కమిటీ సభ్యులతో కలిసి స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈద్గా దగ్గర రంజాన్ పండుగ పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈద్గా దగ్గర టెంట్లు మరియు మంచినీరు సౌకర్యం మరియు సౌండ్ సిస్టం మరియు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈద్గా వద్ద శానిటేషన్ సిబ్బందితో శుభ్రం చేయాలని ఆదేశించారు. అక్కడ జరుగుతున్న సానిటేషన్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్



**చట్టం రామగుండం :** రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆసుపత్రికి తరలించారు. రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రం సమీపంలో బైక్ పై వెళుతున్న ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాడు. అటుగా కారులో వెళుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పరిస్థితి గమనించి వెంటనే అక్కడ ఆగిపోయాడు. తీవ్ర గాయాల పాలైన వ్యక్తికి స్థానికుల సహాయంతో ప్రథమ చికిత్స చేసి స్థానిక పోలీసులకు, 108 అంబులెన్స్ కు కాల్ చేసి పిలిపించారు. వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మానవత్వాన్ని చాటుకున్నారు. తిరిగి వైద్యులకు కాల్ చేసి గాయపడిన బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## లెప్రసీ సర్వే



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లో గల అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ నుండి 31వ తేదీ వరకు లెప్రసీ సర్వే నిర్వహిస్తున్నామని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ సర్వేలో ఇప్పటివరకు 35,172 మందికి కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా నలుగురిని అనుమానితులుగా గుర్తించామని తెలిపారు. వీరికి మిగతా పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తామన్నారు. ఈ సర్వేలో సూపర్వైజర్లు ఆనంద్, శాంత, 11 మంది ఆశ వర్కర్లు, ఆరుగురు ఏఎన్ఎం లు పాల్గొన్నారని తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం



**చట్టం ఆర్మూర్:** హ్యూమన్ రైట్స్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన సయీద్ అవెజ్ ను నియమించినట్లు హ్యూమన్ రైట్స్ హెడ్ ఆఫీస్ ద్వారా సమాచారం వచ్చినట్లు సయీద్ అవెజ్ తెలిపారు.

# పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**చట్టం/పరకాల :** పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్(TASK)అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని సుందరీ కరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు.ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతీ &యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థానిక నిరుద్యోగ యువత ఉపాధించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంకు సుందరీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రనకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా , ప్లేస్మెంట్స్ మరియు ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ సవీన్ రెడ్డి , హనుమకొండ ఇండస్ట్రీస్ జిఎం నవీన్ , ఆర్డీవో నారాయణ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్ లో నేడు "ఉగాది ఉత్సవం"



- విశ్వావసు నామ పంచాంగ శ్రవణం..
- ఉగాది కవి సమ్మేళనం కవులకు, కవయిత్రులకు ప్రముఖులకు సన్మానం..
- హాజరు కానున్న మాజీమంత్రి హరీష్ రావు
- సిద్దిపేట ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చిన నిర్వహణ కమిటీ.

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని సిద్దిపేట పట్టణం కోటిలింగాలగుడి వెనక ఉన్న బ్రాహ్మణ పరిషత్ సంక్షేమ సదనం భవనం లో "ఉగాది ఉగాది ఉత్సవం "జరుగుతుందని ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు శనివారం బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వేలేటి రాధాకృష్ణ శర్మ, మంగు హరిహరావు, దూస కంటి సత్యనారాయణ,, వేలేటి భాస్కర శర్మ, కలకుంట్ల వెంకట నరసింహా చార్యులు, కలకుంట్ల రంగాచార్యులు,కలకుంట్ల శేషు కుమార్, జక్కాసపురం నాగరాజు శర్మ, బ్రంహోభట్ల నాగరాజు శర్మ, నాగరాజు శర్మ,శనగల శేఖర్ శర్మ,ఒడితెల రమేష్, శాస్త్రుల విజయ్ కుమార్,, గండికోట రాజు తదితరులు మాట్లాడారు.. ఉగాది ఆదివారం రోజున సాయంత్రం ప్రాంరంభం అయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని తెలిపారు. 4:30కి బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఉగాది కవిసమ్మేళనం ప్రారంభం అవుతుందని తెలిపారు. సిద్దిపేట కు చెందిన కవులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు.. 6:30 కి పంచాంగ శ్రవణం ప్రారంభం అవుతుందని తెలిపారు.. ప్రముఖ గేయ రామాయణ గాధ కథకులు బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ రామశర్మ, గారు పంచాంగ శ్రవణం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట పేటకు చెందిన వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య అతిధి హరీష్ రావు చేతుల మీదుగా సన్మానం చేస్తారని తెలిపారు.. కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట లో 40 ఏండ్ల క్రితం మాజీ సీఎం కేసీఆర్ దేశం లోనే మొట్టమొదటి బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మింప జేశారని తెలిపారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సుమారు కోటి రూపాయల నిధులతో పరిషత్ భవనాన్ని ఆధునీకరింపజేశారని తెలిపారు. హరీష్ రావు సూచన మేరకు పరిషత్ భవనం లో ఉగాది ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని సిద్దిపేట పట్టణ ప్రజలు ఈ ఉత్సవానికి హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

## చర్లపల్లి పాఠశాలలో ఫ్రూట్ ఫెస్ట్



**చట్టం/పరకాల :** హనుమకొండ జిల్లా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున యుకే లో ఉంటున్న గోళ్ళ అస్మిత శ్రీమన్ దంపతుల ముద్దుల కుమారుడు శక్తి స్వరూప్ పుట్టినరోజు సందర్భంగా ఫ్రూట్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పండ్లు మన ఆరోగ్యానికి చాలా అవసరమని ఎందుకంటే అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయనీ, ఇవి మన శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయనీ, రోగనిరోధక శక్తిని పెంచు తాయనీ మరియు వివిధ వ్యాధుల బారిన పడకుండా కాపాడు తాయనీ అన్నారు.పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి మరియు కణాల నష్టం (cell damage) నుండి రక్షిస్తాయనీ,కొన్ని పండ్లు గుండె జబ్బులు, మధుమేహం మరియు కొన్ని రకాల క్యాన్సర్ల నుండి రక్షించడంలో సహాయపడతాయనీ.పండ్లు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయనీ, మలబద్ధకం నివారిస్తాయనీ మరియు శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తాయనీ.పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మం మరియు జుట్టుకు పోషణ అందించి, వాటిని ఆరోగ్యంగా ఉంచుతాయనీ,పొటాషియం అధికంగా ఉండే పండ్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయని , పండ్లు ఎంచుకునేటప్పుడు తాజావి, రంగురంగులవి, మరియు మచ్చలు లేనివి ఎంచుకోవాలనీ.మీరు తినే పండ్ల రకాన్ని బట్టి, వాటిని ఎలా నిల్వ చేయాలి అనేది తెలుసుకోవాలనీ.పండ్లను కడిగి, తొక్కతో సహా తినడం మంచిదనీ, ఎందుకంటే తొక్కలో కూడా పోషకాలు ఉంటాయనీ,ప్రతిరోజూ వివిధ రకాల పండ్లను తినడం ద్వారా, శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు లభిస్తాయనీ అన్నారు. అనంతరం పిల్లలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. మరియు అస్మిత శ్రీమన్ దంపతులకు ప్రధానోపాధ్యాయు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచ రాజు కుమార్ అంగన్వాడి టీచర్స్ బీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య, ఆయాలు సుశీల సరోజన రమ పాల్గొన్నారు.



## యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..





**చట్టం /దామెర :** ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చే నెల నెల 4వ తేదీన పరకాల పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, దామెర మండల పరిధి నిరుద్యోగ యువత, తమ విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కొంక అశోక్ ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళా ఒక్క రోజు మాత్రమే నిర్వహిస్తారని, యువత దామెర పోలీస్ స్టేషన్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే గ్రామాల వారీగా నియమించిన పోలీస్ అధికారులను సంప్రదించాలన్నారు. దామెర గ్రామ పోలీసు అధికారి కె.శ్రీనివాస్ 87125 44623, లాదెల్ల, వెంకటాపూర్, కోగిల్వాయి, సింగరాజు పల్లి గ్రామాలు పి.రాము 9948792789, పులుకుర్తి, పసరగొండ గ్రామాలు బండి రమేష్ 8328042461, ఒగ్లాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాలు బి.రమేష్ 87125 44311, తక్కల్లపాడు, దమ్మన్నపేట, ఊరుగొండ గ్రామాలు ఎస్ ప్రణయ్ కుమార్ 9133779753, కౌకొండ, సర్వాపూర్ గ్రామాలు జి అనిల్ 9848873248, రామ కృష్ణాపూర్, కంఠాత్మకూర్ గ్రామాలు జి సురేష్ 87125 84040, దామెర పోలీస్ స్టేషన్ 871 2685020 లో సంప్రదించాలని ఎస్సై అశోక్ పేర్కొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శనివారం రోజు ఏప్రిల్ 2న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేకపోతుల నరేందర్ గౌడ్ పిలుపుమేరకు నిర్వహించారు. విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్రంలో అమలు చేసిన బిల్లుని, చట్టబద్ధతతో లోక్సభలో కూడా అమలు చేయాలని, అన్ని బీసీ సంఘాలు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, అన్న గౌడ్, నారా గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి,యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఉప్పునూతల రాజా గౌడ్, రాష్ట్ర ఈసీ మెంబర్, కపిల్, బీసీ నాయకులు, రాజు, రవి, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీలు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కిసాన్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రోజు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ బృందం సభ్యులు తనిఖీలు చేశారు. సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా, ఫార్మసి నిర్వహణ తదితర వాటిని తనిఖీ చేసామని తెలిపారు. డిస్ట్రిక్ట్ ఫార్మసీ సూపర్వైజర్ నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, జి జి హెచ్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్చన, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ సిద్ధాంతి వేషధారణలో అలరించి పంచాంగ శ్రవణం చేశారు. విద్యార్థుల ఉగాది వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం దామోదర్ మాట్లాడుతూ ఇలాంటి వేషధారణలు వేడుకలు వలన మన సంస్కృతి, సంప్రదాయాలను బావితరాలకు అందించవచ్చు అన్నారు. ఉగాది పచ్చడిని సేవించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, శివనంద, లావణ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



**చట్టం /హనుమకొండ:** జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM